# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి


తెలుగు దినపత్రిక

తెలంగాణ | గురువారం, 17- సెప్టెంబర్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 50 | పేజీలు 08 | వెల : 6/-


## పంజాబ్ కింగ్స్ హెడ్ కోచ్‌గా రికీ పాంటింగ్

**ముంబై:** ఐపీఎల్2025లో పంజాబ్ కింగ్స్ ప్రధాన కోచ్‌గా ఆస్ట్రేలియన్ మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ నియమితులయ్యాడు. గత ఐపీఎల్ లో ఢిల్లీ జట్టు విఫలమవ్వడంతో.. ఆ జట్టుకు కోచ్ గా ఉన్న పాంటింగ్ ను ఫ్రాంచైజీ వదులకుంది. దీంతో పాంటింగ్ ను పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీ తమ జట్టుకు ప్రధాన కోచ్‌గా నియమించింది. గత రెండు ఐపీఎల్ సీజన్లలో ప్రధాన కోచ్‌గా ఉన్న ట్రెవర్ బేలిస్ స్థానంలో రికీ బాధ్యతలు తీసుకోనున్నారు. కాగా, 2008లో టీ20 లీగ్ ప్రారంభమైనప్పటి నుండి పంజాబ్ కింగ్స్ ఇంకా ఐపీఎల్ టైటిల్ గెలవలేదు. ఫ్రాంచైజీ ప్రధాన కోచ్‌గా పాంటింగ్ నియామకంపై పంజాబ్ కింగ్స్ సతీష్ మీనన్ మీడియాతో మాట్లాడుతూ.. "రాబోయే 4 సీజన్‌లలో మా జట్టును మార్గనిర్దేశం చేయడానికి, స్ట్రాంగ్ గా నిర్మించడానికి ప్రధాన కోచ్ గా పాంటింగ్ ను నియమించడం ఆనందంగా ఉందన్నారు. పాంటింగ్‌తో కలిసి పనిచేసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా మని అతడి అనుభవం మాకెంతో ఉపయోగపడుతుందని చెప్పారు.

## 21న ఢిల్లీ కొత్త సిఎం ప్రమాణ స్వీకారం



**న్యూఢిల్లీ :** ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపిన ఒక వర్తమానంలో కొత్త ముఖ్యమంత్రిగా ఆతిశీ ప్రమాణ స్వీకారానికి తేదీని ఈ నెల 21గా ప్రతిపాదించారు. అర్వింద్ కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రిగా మంగళ వారం రాజీనామా చేయగా, ఢిల్లీలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశం ఇవ్వవలసిందిగా ఆతిశీ కోరిన తరువాత ఈ పరిణామం చోటు చేసుకుంది. కేజ్రీవాల్ ఢిల్లీ సిఎం పదవికి కేజ్రీవాల్ రాజీనామా లేఖ ప్రతులను, కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు ఆతిశీ అవకాశం కోరుతున్న లేఖ ప్రతులను 'ఇండియా టుడే' ప్రత్యేకంగా సంపాదించింది. కేజ్రీవాల్ తన రాజీనామా లేఖను లెఫ్టినెంట్ గవర్నర్‌కు కాకుండా రాష్ట్రపతి ముర్మును ఉద్దేశించి రాశారు. అయితే, కేజ్రీవాల్ తన రాజీనామా సమర్పణకు ఎల్‌జి వికె సక్సేనాను స్వయంగా కలవడం గమనార్హం. పదవికి కేజ్రీవాల్ రాజీనామా లేఖను రాష్ట్రపతి ముర్ముకు లెఫ్టినెంట్ గవర్నర్ పంపినట్లు అధికార వర్గాలు తెలిపాయి.

## కేకే5 గనిలో కార్మికుడి మృతి

- మ్యాన్ రైడింగ్ నుండి పడి పోయిన కోల్ కట్టర్ లక్ష్మణ్
- ఆసుపత్రికి తరలించిన సాటి కార్మికులు
- అప్పటికే మరణించినట్లు వైద్యుల నిర్ధారణ
- కార్మికుని మృతిని గని ప్రమాదంగా గుర్తించాలి

2లో..



# 'ఒకే దేశం - ఒకే ఎన్నిక'

**కేంద్ర మంత్రివర్గం ఆమోదం.. రెండు దశల్లో ఎన్నికలు..**

**2029 నుంచే విధానం.. రాజ్యాంగ సవరణలు అవసరమన్న కోవింద్ కమిటీ**



**న్యూఢిల్లీ:** న్యాయ మంత్రిత్వ శాఖ 110 రోజుల ఎజెండాలో భాగంగా క్యాబినెట్ ముందు జమిలీ ఎన్నికల నివేదికను ఉంచారు. లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిం చాలని, ఆ తర్వాత 100 రోజులలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపాలని ఉన్నత స్థాయి కమిటీ సిఫారసు చేసింది. సిఫారసులను అమలు చేసే విషయాన్ని పరిశీలించేందుకు ఓ గ్రూపును ఏర్పాటు చేయాలని ఉన్నత స్థాయి కమిటీ ప్రతిపాదించింది. కాగా జమిలీ ఎన్నికల నిర్వహణకు రాజ్యాంగ సవరణ అవసరమవుతుంది. ఇందుకు పార్లమెంటు ఆమోదం తప్పనిసరి. పార్లమెంటు ఆమోదించాక ఇక సవరణలకు రాష్ట్రాలు ఆమోదం తెలపాల్సిన అవసరం ఉండదు. అయితే లోక్‌సభ ఎన్నికలలో కేవలం 240 స్థానాలు మాత్రమే గెలుచుకున్న బీజేపీ మెజారిటీ కోసం మిత్రపక్షాలైన జేడీయూ, టీడీపీ, లోక్ జనశక్తి పార్టీల మద్దతుపై ఆధారపడాల్సి వచ్చింది. కాగా జమిలీ ఎన్నికలకు ఈ పార్టీలు మద్దతు ఇస్తాయా లేదా అనే అనుమానాలు తలెత్తుతుండగా.. ఈ మూడు పార్టీలు జమిలీ ఎన్నికల ప్రతిపాదనను సమర్థించాయని బీజేపీ వర్గాలు తెలిపాయి. ప్రక్రియ ప్రారంభించాల్సిందే.. 2029లో జమిలి ఎన్నికలు జరిపిన పక్షంలో ఆ ప్రక్రియను ఇప్పటి నుండే ప్రారంభించాల్సి ఉంటుంది. లోక్‌సభ, శాసనసభల పదవీకాలంపై రాజ్యాంగ నిబంధనలను పార్లమెంట్ సవరించిన తర్వాత అనేక రాష్ట్ర ప్రభుత్వాలు 2029లో%ా%అంటే ఐదు సంవత్సరాల పదవీకాలాన్ని పూర్తి చేసుకోవడానికి ముందే రద్దవుతాయి. జమిలి ఎన్నికలకు సిద్ధమా కాదా అనేది తేల్చుకోవాల్సింది కేంద్ర ప్రభుత్వమేనని కోవింద్ కమిటీ తెలిపింది. ఇవి 2-3 ఏండ్లు అధికారంలో ఉంటాయి ఉత్తరప్రదేశ్, పంజాబ్, గుజరాత్ రాష్ట్రాలు ఏ పార్టీకి స్పష్టమైన ఆధిక్యత ఇచ్చినప్పటికీ ఆ ప్రభుత్వాలు రెండు సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ కాలం మాత్రమే మనుగడలో ఉంటాయి. ఈ రాష్ట్రాల శాసనసభలకు 2027లో ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇక పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అస్సాం, కేరళ రాష్ట్రాలకు 2026 ఎన్నికలు జరుగుతాయి కాబట్టి ఆ ప్రభుత్వాలు మూడు, అంతకంటే తక్కువ సంవత్సరాలు అధికారంలో ఉంటాయి. అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఒడిషా, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, హర్యానా ప్రభుత్వాలు మాత్రమే ఐదు సంవత్సరాలు అధికారంలో ఉంటాయి.

### కమిటీ ఏం చెప్పింది?

లోక్‌సభ పదవీకాలానికి సంబంధించిన ఆర్టికల్ 83, శాసనసభల పదవీకాలానికి సంబంధించిన ఆర్టికల్ 172ను సవరించాల్సి ఉంటుందని కోవింద్ కమిటీ సూచించింది. సవరణలకు ముందు రాష్ట్రపతి నోటిఫికేషన్ జారీ అవుతుంది. సవరణలకు పార్లమెంట్ ఆమోదం లభించకపోతే నోటిఫికేషన్

మిగతా 7లో..

# యువతలో ఉపాధి నైపుణ్యాలను పెంపొందిస్తాం

- దళిత, మహిళా పారిశ్రామికవేత్తలకు చేయూత
- చంద్రబాబు, వైఎస్ వల్లే రాష్ట్రంలో ఐటీ పరుగులు
- మంచి విధానాలు ఎవరివైనా అమలు చేస్తాం
- బీఆర్ఎస్ హయాంలోని బకాయిలను చెల్లిస్తాం : సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- తెలంగాణ ఎంఎస్ఎంఈ - 2024 పాలసీ ఆవిష్కరణ




**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమ (ఎంఎస్ఎంఈ)లకు రానున్న ఐదేండ్లలో రూ.4,000 కోట్లు కేటాయిస్తాం. దేశ ఆర్థిక వ్యవస్థలో ఈ రంగానిది కీలకమైన పాత్ర. గత సర్కార్ హయాంలో చిన్న పరిశ్రమలకు బకాయి పడ్డ రాయితీలు, సబ్సీడీలను దశల వారీగా చెల్లిస్తాం. రాష్ట్రంలో ఐటీ విప్లవానికి ఆద్యుడు చంద్రబాబు. అ తర్వాత దాన్ని వైఎస్ మరింత పరుగులు పెట్టించారు. ఫలితంగా రాష్ట్రానికి తలమానికంగా ఉన్న హైటెక్ సిటీ పెద్ద పెద్ద ఐటీ కంపెనీలకు వేదికైంది. వాటికి తోడు లైఫ్ సైన్స్, ఫార్మా రంగాల్లో రాష్ట్రం గణనీయమైన వృద్ధి సాధించింది. కోవిడ్ కాలంలో దేశంలో నాలుగు వ్యాక్సిన్లు తయారైతే అందులో మూడు హైదరాబాద్ కేంద్రంగానే తయారయ్యాయి. పాలకులు మారినా వారి విధానాలు మంచివైతే అమలు చేస్తాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం హైదరాబాద్‌లోని శిల్పాకళా వేదికలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తదితరులతో కలిసి "ఎంఎస్ఎంఈ పాలసీ 2024'ని సీఎం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నప్పుడు పివి నరసింహారావు చేసిన కృషిని మర్చిపోలేమని చెప్పారు. విధానాలు రూపొందించకుండా రాష్ట్రాలు అభివృద్ధి చెందవని పేర్కొన్నారు. విద్యార్థులు, యువతలో నైపుణ్యాల పెంపునకు టాటా గ్రూపునతో కీలక ఒప్పందం కుదర్చుకున్నామని అన్నారు. రాష్ట్రంలోని 64 ఐటీఐలను రూ.2400 కోట్లతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చుతున్నామని తెలిపారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.300 కోట్లు వెచ్చిస్తుంటే, టాటా గ్రూపు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)లో భాగంగా రూ.2,100 కోట్లు అందించడానికి ముందుకొచ్చిందని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో ప్రతీ ఏడాది లక్ష మంది ఇంజినీరింగ్ విద్యార్థులు బయటకు వస్తున్నారనీ, వారందరికీ ఈ యూనివర్సిటీ ద్వార నైపుణ్యంలో శిక్షణ అందిస్తామని చెప్పారు. ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించేలా పరిశ్రమలను ప్రోత్సహిస్తామన్నారు. వ్యవసాయం దండగ కాదు.. పండగ అనేది తమ ప్రభుత్వ నినాదమన్నారు. అలాగని ఇంట్లోని అందరూ వ్యవసాయంపైనే ఆధారపడితే పెద్దగా ఆదాయాలు రావని పేర్కొన్నారు. ఇంట్లో ఒకరిద్దరు వ్యవసాయం పని చేయాలనీ, మిగితా వారు ఉపాధి, వ్యాపార అవకాశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. దాంతో కుటుంబ ఆదాయాలు పెరుగుతాయని పేర్కొన్నారు. వ్యవసాయానికి చేయూత అందించేందుకు రూ.18వేల కోట్ల నిధులు విడుదల చేసి రైతుల రుణాలు తీర్చామని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేశారు..

మిగతా 6లో..

# నవంబర్10లోగా బీసీ గణన పూర్తి చేయాలి


### కాంగ్రెస్ సర్కారుకు కేటీఆర్ డెడ్‌లైన్..

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**



కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ వర్కింగ్ కల్వకుంట్ల తారకరామారావు డెడ్‌లైన్ విధించారు. నవంబర్ 10వ తేదీలోగా బీసీ గణన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన బుధవారం బీఆర్ఎస్ బీసీ నేతలతో సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ పేరుతో చేసిన మోసంపై పార్టీకి సంబంధించిన బీసీ నేతలతో చర్చించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. అమలు జరిగే వరకు కాంగ్రెస్ సర్కారును నిలదీస్తామని స్పష్టం చేశారు. 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనన్నారు. వెంటనే సమగ్ర కులగణన ప్రారంభించి.. నవంబర్ 10వ తేదీలోగా పూర్తి చేయకుంటే బీసీల తరఫున ఎలా ముందుకువెళ్తామన్న దానిపై కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. అవసరమైతే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామన్నారు. బీసీలకు రూ.లక్ష కోట్ల బడ్జెట్ ఇస్తామని చెప్పి రూ.8వేలకోట్లు మాత్రమే బడ్జెట్‌లో పెట్టారని విమర్శించారు. బీసీ సబ్‌ప్లాన్ తీసుకురావాలన్నారు. రూ.25వేల నుంచి రూ.35వేలకోట్లు పెట్టాలన్నారు. స్థానిక సంస్థల్లో బీసీల వాటా పెంచాలన్నారు. ఎంబీసీలకు మంత్రిత్వశాఖ ఏర్పాటు చేస్తామన్నారని.. హామీ ఇచ్చిన మేరకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేబినెట్‌లో ఇద్దరు మాత్రమే బీసీ మంత్రులు ఉన్నారన్నారు. నేతన్నలు సంక్షోభంలో ఉన్నారని.. చేపపిల్లల పంపిణీ ఆపేసి గంగపుత్రుల పొట్టగొడుతున్నదని ధ్వజమెత్తారు. బలహీన వర్గాల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పోరాడుతుందన్నారు. బీసీ డిక్లరేషన్‌లోనే దాదాపు దాదాపు 70 హామీలు ఉన్నాయని.. బీసీల కోసం బీఆర్ఎస్ కదిలిందన్నారు. రాష్ట్రంలోని బలహీన వర్గాలకు పెద్దదిక్కుగా బీఆర్ఎస్ ఉంటుందన్నారు. జమిలి ఎన్నికలపై కేంద్ర ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలన్నారు. వచ్చే ఎన్నికల కోసం దేశంలోని అన్ని ప్రభుత్వాలను రద్దు చేస్తారా? బీఆర్ఎస్ నేత ప్రశ్నించారు. ఈ జమిలీ ఎన్నికలపై పార్టీ నేతలమంతా కూర్చొని చర్చించి నిర్ణయిస్తామన్నారు.

## భారత్‌లో మరో మంకీపాక్స్ కేసు నమోదు



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

భారత్‌లో ప్రాణాంతక మంకీపాక్స్ (ఎంపాక్స్) కేసుల సంఖ్య రెండుకు చేరింది. ఇటీవల యూఏఈ నుంచి వచ్చిన 38 ఏళ్ల వ్యక్తికి ఈ వైరస్ సోకినట్టు కేరళ ఆరోగ్యశాఖ వెల్లడించింది. మలప్పురం జిల్లాకు చెందిన వ్యక్తి మంకీపాక్స్ లక్షణాలతో మంజేరి వైద్యశాలలో చేరి చికిత్స పొందుతున్నారని రాష్ట్ర ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ ఫేస్‌బుక్ వేదికగా వెల్లడించారు. విదేశాల నుంచి వచ్చిన వారు ఎవరైనా మంకీపాక్స్ లక్షణాలు కనిపిస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని , త్వరగా చికిత్స పొందాలని ఆమె విజ్ఞప్తి చేశారు. బాధితుడు ఈ లక్షణాలను ముందుగానే గుర్తించి , తనకుటుంబం నుంచి ఐసొలేట్ అయ్యాడని పేర్కొన్నారు. అతడి నమూనాలను పరీక్షించగా మంకీపాక్స్ పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్టు చెప్పారు. భారత్‌లో సెప్టెంబర్ 9న తొలి మంకీపాక్స్ కేసు నమోదైంది.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

గురువారం,
19-09-2024



## పండుగల సీజన్‌కు 48 ప్రత్యేక రైళ్లు



**అక్టోబర్ 21 నుంచి నడుపనున్నట్లు ప్రకటించిన ఎస్‌సీఆర్‌హైద**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

దసరా, దీపావళి, ఛత్ పండుగల నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే జోన్ ఆధ్వర్యంలో 48ప్రత్యేక రైళ్లను నడుపనున్నట్లు అధికారులు బుధవారం తెలిపారు. అక్టోబర్ 21 నుంచి నవంబర్ 13వరకు ప్రత్యేక రైళ్లు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. నాందేడ్-పన్వేల్ మధ్య 24, కొచువెల్లి-నిజాముద్దీన్ మధ్య 16, పుణె-కరీంనగర్ మధ్య 8 సర్వీసులను ఏర్పాటు చేశారు. అలాగే గోరఖ్‌పూర్-మహబూబ్‌నగర్ రైల్వేస్టేషన్ల మధ్య రెండు ప్రత్యేక సర్వీసులు పొడిగించినట్టు అధికారులు ప్రకటించారు. ఈ నెల 21, 22 తేదీల్లో సర్వీసులు నడుస్తాయని పేర్కొన్నారు.

## గనికి వచ్చే రోడ్డును బాగు చేయించండి



టైమ్స్ ఆఫ్ వార్త - మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే న్యూటెక్ గని కార్మికులు విధులకు హాజరయ్యే సమయంలో ఆర్కే 7 గని ఫ్యాన్ మూల మలుపు వద్ద గల రోడ్డు బాగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే గనికి వచ్చే రోడ్డును బాగు చేయించాలని గని కార్మికులు కోరారు. ఈ మేరకు బుధవారం గని సంక్షేమ అధికారి సృజన్ పాల్ కు కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ, ఆర్కే 7 ఫ్యాన్ మూల మలుపు వద్ద రోడ్డు వర్షాకాలం తీవ్ర చాలా బురదమయం కావడంతో వాహనాలపై వచ్చే కార్మికులు ఇబ్బందులు పడుతూ, బురదలో జారీ పడుతున్నారని, అదేవిధంగా వర్షాలు లేనప్పుడు ఎండకు దుమ్ముతో సతమతమవుతూ, ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇంటినుండే రక్షణ అని నినాదంతో ముందుకు వెళుతున్న యాజమాన్యం కార్మికులకు గని ఆవరణలోనే రక్షణ లేకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి, కార్మికుల శ్రేయస్సు దృష్ట్యా, సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గని సీనియర్ కార్మికుడు జే కుమార్, కార్మికులు కస్తూరి చంద్రశేఖర్, బొడ్డు సురేందర్, తిరుపతిరెడ్డి, బుద్ధి ప్రసాద్, పెరుక ప్రసాద్, తిరుపతి, రాజారాం, చెన్నూరి శ్రీనివాస్, రాజమౌళి, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

# కేకే5 గనిలో కార్మికుడి మృతి

- మ్యాన్ రైడింగ్ నుండి పడి పోయిన కోల్ కట్టర్ లక్ష్మణ్
- ఆసుపత్రికి తరలించిన సాటి కార్మికులు
- అప్పటికే మరణించినట్లు వైద్యుల నిర్ధారణ
- కార్మికుని మృతిని గని ప్రమాదంగా గుర్తించాలి
- కార్మిక సంఘాల డిమాండ్



గని ముఖ ద్వారం వద్ద ఆందోళన చేస్తున్న కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు



మాట్లాడుతున్న ఏరియా జీఎం జి దేవేందర్



టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

సింగరేణి ఏరియాలోని కేకే 5 గనిలో మ్యాన్ రైడింగ్ పై నుండి పడిపోయి కార్మికుడి మృతి చెందిన సంఘటన బుధ వారం పట్టణంలో సంచలనాన్ని సృష్టించింది. ఏరియాలోని సింగరేణి కేకే5 గనిలో మంగళవారం రెండవ బదిలీలో కేకే5 గనిలో కోల్ కట్టర్‌గా విధులు నిర్వహిస్తున్న మోకెనపల్లి లక్ష్మణ్ రెండవ షిఫ్ట్ విధులు ముగించుకొని, గని ఉపరితలానికి మ్యాన్ రైడింగ్ పై వస్తుండగా మార్గమధ్యలో మ్యాన్ రైడింగ్ నుండి కింద పడిపోయాడు. అతని వెనుకాల వస్తున్న తోటి కార్మికులు గమనించి, గని అధికారులకు సమాచారం అందించి, కార్మికుడిని గని ఉపరితలానికి తీసుకు వచ్చేందుకు స్ట్రక్చర్ సైతం లేకపోవడం కార్మికులే లక్ష్మణ్ ను ఎంతో ప్రయాసకు ఓర్చి చేతులమీదుగా గని ఉపరితలానికి తీసుకు వచ్చి, హుటాహుటిన ఏరియాలోని కేకే డిస్పెన్సరి కి తీసుకువెళ్లారు. డిస్పెన్సరిలో సరైన వైద్యులు అందుబాటులో లేకపోవడంతో, మెరుగైన వైద్యం కోసం రామకృష్ణపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే కార్మికుడు మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె లు కలరు. కాగా ప్రమాదం సమాచారం అందుకున్న కార్మిక సంఘాల నాయకులు శైలేంద్ర సత్యనారాయణ (ఏఐటీయూసీ), భీమనాదుని సుదర్శన్ (ఏఐటీయూసీ), కాంపెల్లి సమ్మయ్య (ఐఎన్టియుసి), దేవి భూమయ్య (ఐఎన్టియుసి), ఎస్ నాగరాజ గోపాల్ (సిఐటియు),అల్లి రాజేందర్ (సిఐటియు)లు ఆసుపత్రికి చేరుకుని, ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. అనంతరం కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, భూగర్భ గనిలో మ్యాన్ రైటింగ్ పై జారి పడడంతో కోల్ కట్టర్ కార్మికుడు లక్ష్మణ్ ప్రమాద స్థలంలోనే మృతి చెందాడని, కార్మికుని మృతిని గని ప్రమాదంగా గుర్తించి, మృతునికి రావాల్సిన అన్ని రకాల యాక్సిడెంట్ బెనిఫిట్స్ తో పాటు బ్యాంకు భీమా వర్తింపజేయాలని, మృతుని డిపెండెంట్ కు సూటబుల్ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. అధికారులు బొగ్గు ఉత్పత్తిపై చూపెట్టిన శ్రద్ధ కార్మికుల రక్షణకు, సౌకర్యాల కల్పనకు చూపెట్టడం లేదని ఆరోపించారు. గనిలో ప్రమాదం జరిగితే గాయపడ్డ కార్మికుడిని ఉపరితలానికి తీసుకు వచ్చేందుకు స్ట్రక్చర్ సైతం అందుబాటులో లేకపోవడం విచారకరమని యాజమాన్యం తీరుపై తీవ్రంగా మండిపడ్డారు.

అదేవిధంగా బుధవారం ఉదయం సైతం అన్ని కార్మిక సంఘాల నాయకులు గని వద్దకు చేరుకొని, కార్మికుని మృతిని గని ప్రమాదంగా గుర్తించి అన్ని రకాల యాక్సిడెంట్ బెనిఫిట్స్ అందజేయాలని డిమాండ్ చేస్తూ, కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు పెద్ద ఎత్తున గని ముఖద్వారం ఎదుట బైఠాయించి, ధర్నా నిర్వహించారు. చివరికి ఏరియా జీఎం జి దేవేందర్ గని వద్దకు చేరుకొని, కార్మికుల్ని కార్మిక సంఘాల నాయకుల్ని శాంతింపజేస్తూ, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి, లక్ష్మణ్ కుటుంబానికి ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

## బుంగ పాపరాజు జ్ఞాపకార్థం క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలోని ఉన్నత పాఠశాల క్రీడాకారులకు క్రీడా దుస్తులను అదే గ్రామానికి చెందిన బుంగ పాపరాజు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు పదివేల రూపాయలను మేడి ఆదాం వారి కుటుంబ సభ్యులు ఐదువేల రూపాయలతో విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆళ్ల పాడు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు,ఆళ్లపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుంగ రాములు, బోనకల్ మండల బీసీ సెల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కందుల పాపారావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు పారా వెంకట మోహన్ రావు, తోటకూర వెంకటేశ్వరరావు, సామాజిక కార్యకర్త మరీదు బరకయ్య, షేక్ నాగుల మీరా, వేల్పుల రమేష్, బుంగ లక్ష్మయ్య, మరీదు వెంకన్న, హై స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి : టీఎస్ యుటిఎఫ్

**మధ్యాహ్న భోజన సమయంలో ప్లకార్డులతో నిరసన**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



సోషల్ వెల్ఫేర్, బీసీ గురుకుల పాఠశాలలో ఉన్నటువంటి, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీఎస్ యుటిఎఫ్, అన్ని గురుకుల జేఏసీ లో సంయుక్త ఆధ్వర్యంలో, దశలవారి పోరాటంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో ఉన్నటువంటి సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల బీసీ వెల్ఫేర్ పాఠశాల ఎదుట మధ్యాహ్న భోజన సమయంలో డిమాండ్స్ తో కూడిన ప్రకాడ్స్ తో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ మాట్లాడుతూ ప్రధానంగా గురుకుల సమయపాలనను మార్చాలని, ఇప్పుడున్న రేట్లు కనుగణంగా విద్యార్థులు యొక్క మెస్ ఛార్జీలను పెంచాలని పక్కా బిల్డింగులను,నిర్మించాలని ఉపాధ్యాయులకు 010 హెడ్ ద్వారా వేతనాలు చెల్లించాలని బిసి గురుకులంలో డిప్యూటీ వార్డ్ ను నియమించాలని,రాత్రి వేళల్లో కేర్ టేకర్స్ ను నియమించాలని తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గురుకుల జేఏసీ ప్రభుత్వం సమస్యలు పరిష్కరించినట్లయితే ఈనెల 22, 23 తారీకుల్లో కలెక్టర్లకు మరియు శాసనసభ్యులకు మెమోరాండమ్ ఇవ్వటం జరుగుతుందని, అప్పటికి పరిష్కరించని యెడల ఈ నెల 28వ తారీఖున హైదరాబాదులో మహాధర్నా జరుగుతుందని తెలియజేశారు కావున ప్రభుత్వం వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సదాబాబు, టీఎస్ యుటిఎఫ్ మండల నాయకులు పి .గోపాలరావు , సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ పివి పద్మావతి, ఎండి షీలా బేగం, ఎస్.కె పర్జానా,డి. శ్రీదేవి, డి మాధురి బిందు మహాలక్ష్మి వా నాగమణి ,స్వరూప ,సత్యవతి, వాణి రాజ్యలక్ష్మి, బీసీ వెల్ఫేర్ ఉపాధ్యాయులు పరశురాం, భద్రు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మధిర ప్రజలు తలెత్తుకునే విధంగా పరిపాలన చేస్తా

**దళిత బంధు 2వ విడత లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని




ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ అమలులో భాగంగా భూమిలేని నిరుపేద కుటుంబాలకు ఈ ఏడాది నేరుగా వారి ఖాతాల్లో 12 వేల రూపాయలు జమ చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. మంగళవారం మధిర నియోజకవర్గం చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో దళిత బంధు రెండో విడత లబ్ధిదారులు 847 కుటుంబాలకు 15 కోట్ల 54 లక్షల 32 వేల 620 రూపాయల మంజూరి పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి డిప్యూటీ సీఎం మాట్లాడారు. నిరంకుశ రాచరిక పరిపాలన నుంచి తెలంగాణ రాష్ట్రం ప్రజాస్వామ్య పరిపాలనలోకి వచ్చినందున ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం చేసిన ఈ ప్రకటనను వ్యతిరేకించిన వారు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకించినట్టే. అవుతుందన్నారు. సెప్టెంబర్ 17 దినోత్సవం విషయంలో భిన్నాభిప్రాయాలు ఉన్న పార్టీల నాయకులు ప్రజా ప్రభుత్వం ప్రకటించిన ప్రజాపాలన దినోత్సవాన్ని స్వాగతించాలని కోరారు. అనేక మంది త్యాగధనుల పోరాటాల ఫలితంగా రాచరిక పాలన నుంచి ప్రజాపాలన తెచ్చుకున్నామన్నారు. ఈ దేశానికి భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం పరమ పవిత్రమని, వీటిని గౌరవించే ప్రతి ఒక్కరు ప్రజాప్రభుత్వం ప్రకటించిన సెప్టెంబర్ 17ను ప్రజా పాలన దినోత్సవంగా స్వాగతించి గౌరవించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టబోతున్నామని చెప్పారు. ఇప్పటికే భద్రాచలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు ఆరు లక్షల రూపాయలు ఇతర లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయలను ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వ అందిస్తుందన్నారు. సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు కావాలని ప్రజలు కోరుకుంటున్నారని వారి డిమాండ్ కు అనుగుణంగా సేంద్రీయ వ్యవసాయం వైపు రైతులు దృష్టి సారించాలన్నారు. సేంద్రియ వ్యవసాయ సాగు చేసుకోవడానికి చింతకాని మండలానికి పెద్దపీట వేస్తామని ప్రకటించారు. సేంద్రీయ వ్యవసాయం సాగు ద్వారా రైతులు చేసే ఆహార ఉత్పత్తులను విక్రయించడానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపించి కొనుగోలు దారులతో నేరుగా రైతులకు ఒప్పందం చేయిస్తుందని వెల్లడించారు. రైతులకు రుణమాఫీ, పంటల బీమా, రైతు బీమా, సబ్సిడీ విద్యుత్తు అందించడంతో పాటు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు సోలార్ వ్యవసాయ పంపు సెట్లు తీసుకొస్తున్నామని వివరించారు. మధిర నియోజకవర్గం సిరిపురం గ్రామాన్ని సోలార్ వ్యవసాయ పంపు సెట్ల ఏర్పాటుకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామని తెలిపారు. సోలార్ విద్యుత్తు వ్యవసాయం పంపు సెట్ల వినియోగానికి పోగాహొమిగిలిన కరెంటును ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, దీని ద్వారా రైతులకు అదనపు ఆదాయం వస్తుందన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వాములు చేసే విధంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందన్నారు. మధిర నియోజకవర్గం లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు వచ్చే స్వయం సహాయక సంఘాల మహిళలకు సంపూర్ణ సహకారం అందిస్తానని వెల్లడించారు. గృహ జ్యోతి పథకం కింద పేదలకు 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇవ్వడంతో పాటు కొన్ని గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి సోలార్ రూఫ్ టాప్ ద్వారా సౌర విద్యుత్తు ఉత్పత్తి చేసే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. సోలార్ రూట్ టాఫ్ ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్తులో గృహ యజమాని వినియోగానికి పోను మిగిలిన విద్యుత్తును ప్రభుత్వం కొనుగోలు చేయడం వల్ల వచ్చే డబ్బులతో అదనపు ఆదాయం వారికి కలుగుతుందన్నారు. గత దశాబ్ద పాలనలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమై ఉద్యోగులకు వేతనాలు ఇవ్వడానికి పెను భారమైన ఆనాటి పాలన పరిస్థితులను సరిచేసి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి ఒకటవ తేదీన ఉద్యోగులకు వేతనాలు ఇస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గత ప్రభుత్వం నెలల తరబడి పెండింగ్లో పెట్టిన ఆసుపత్రి మందుల బిల్లులు, కల్యాణ లక్ష్మి, మధ్యాహ్న భోజనం కార్మికుల గౌరవ వేతనం, హాస్టల్ మెస్ బిల్లుల బకాయిలను ప్రజా ప్రభుత్వం క్లియర్ చేసిందని వెల్లడించారు.

**మధిర ప్రజలు తలెత్తుకునే విధంగా పరిపాలన చేస్తా**

నాకు ఓట్లు వేసి గెలిపించిన మధిర నియోజకవర్గ ప్రజలు తలెత్తుకునే విధంగా మీ శాసనసభ్యుడిగా ప్రజా ప్రభుత్వంలో ఉ ప ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నానని చెప్పారు. ప్రజా సంక్షేమం కోసం ప్రతిక్షణం అంకితభావంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ రాష్ట్ర ప్రజల అవసరాలను తీర్చడానికి సంపద సృష్టించడం, సృష్టించిన సంపదను ప్రజలకు పంచడం కోసమే పని చేస్తానని చెప్పారు. చింతకాని మండలంలో దళిత బంధు పథకం కింద 3462 కుటుంబాలు ఎంపీగా చేయడం జరిగిందన్నారు. లిమొదటి విడత, రెండో విడతలో సంపూర్ణంగా దళిత బంధు సాయం అందని 847 కుటుంబాలకు స్పెషలాఫీసర్ల ద్వారా సర్వే చేయించి 15 కోట్ల 54 లక్షల 32 వేల 620 రూపాయల పత్రాలను అందజేశారు. వ్యాపారం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.దళిత బంధు యూనిట్స్ ను లబ్ధిదారుల నుంచి కొనడానికి వీలులేదని,బెదిరించి తీసుకువెళ్లడం నేరమని గుర్తు చేశారు. లబ్ధిదారులను బెదిరించి తీసుకువెళ్లిన యూనిట్స్ ను తిరిగి తీసుకువచ్చి అప్పగించాల్సిన బాధ్యత స్పెషల్ ఆఫీసర్లు, జిల్లా యంత్రాంగం పై ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎడిషనల్ కలెక్టర్ , పంచాయతీరాజ్ డిఇ శ్రీనివాసరావు , విద్యుత్ శాఖ డిఇ నంబూరు రామారావు, ఎంపీడీవో, ఎమ్మార్వో అనంతరాజు, ఈ ఓ ఆర్ డి మల్లెల రవీంద్ర ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోట్ల నాగేశ్వరరావు , పువ్వాళ దుర్గాప్రసాద్ ,మండల కాంగ్రెస్ నాయకులు, ఆర్ ఐ రఘు, ఆర్ ఉష ,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పరామర్శ



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మధిర నియోజకవర్గం చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన కంభం నాగేశ్వర రావు కుటుంబాన్ని పరామర్శించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.

## ప్రభుత్వ ఆసుపత్రిలో భారత ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



ఖమ్మం జిల్లా చింతకాని మండలం ప్రభుత్వాసుపత్రిలో చింతకాని మండల బిజెపి నాయకులు రోగులను పరామర్శించి భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి వారికి పండ్లు అందించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు కొండా గోపి మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి భారత దేశ అభివృద్ధిలో నరేంద్ర మోడీ గారు చేసిన కృషిని, కరోనా ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలను ఆర్థికంగా అల్లాడిస్తున్నప్పుడు దేశ ఆర్థిక పరిస్థితిని నిలకడగా ఉంచుతూ పేద ప్రజలకు ఉచితంగా రేషన్ బియ్యం మందులు అందించారు. స్వతంత్రం వచ్చినప్పటి నుండి ఉన్న జమ్మూ కాశ్మీర్ సమస్యను పరిష్కరించారు. ఎస్సీ వర్గీకరణ వంటి ఎన్నో అభివృద్ధి పనులు బిజెపి ప్రభుత్వంలోని జరిగాయని, ఎన్నో ఏళ్ళ మన అయోధ్య రామ మందిరం కలనీ నెరవేర్చి రామ రాజ్యాన్ని అందిస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు ఓబీసీ మోర్చా అధ్యక్షులు చింతల తాతారావు, దళిత మోర్చా మండల అధ్యక్షులు చిర్రా నాగరాజు, నాయుడు నాగేశ్వరరావు, బల్లి పిచ్చారావు,బక్క సత్యమూర్తి, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి గోపి, హరి, హేమంత్,గిరి, ప్రధాన వైద్యులు డాక్టర్ అల్తాఫ్ ,ల్యాబ్ టెక్నీషియన్ కందిమల్ల సైదులు , డీఈఓ ఉదయ్ కుమారు, సునీల్ కుమార్ తదితర వైద్య సిబ్బంది ,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

గురువారం,
19-09-2024
3

# ప్రభుత్వ విద్యా బోధనకు మెదక్ జిల్లా పాఠశాలలు ఆదర్శం

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



నాణ్యమైన పోషకాహారం , క్రమశిక్షణ ఉత్తమ విద్యా బోధనకు మెదక్ జిల్లా అంగన్వాడి సెంటర్స్ , ప్రభుత్వ పాఠశాలలు ఆదర్శం జిల్లా కలెక్టర్ అంగన్వాడి సెంటర్ పిల్లల చెప్పిన పద్యాలకు ముగ్దుడై ఉత్తమ బోధనకు అంగన్వాడి సెంటర్ టీచర్ ను సన్మానించిన కలెక్టర్ క్షేత్రస్థాయిలో పాపన్నపేట మండలం ఎంకేపల్లి గ్రామంలో పాఠశాల, అంగన్వాడి సెంటర్ పరిశీలించి సంతృప్తి చెందిన కలెక్టర్నాణ్యమైన పోషకాహారం ఉత్తమ విద్యా బోధన క్రమశిక్షణకు ప్రతిరూపాలు మెదక్ జిల్లా అంగన్వాడి సెంటర్స్, ప్రభుత్వ పాఠశాలలు ఆదర్శంగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా పాపన్నపేట మండలం ఎంకేపల్లి గ్రామంలో విస్తృతంగా పర్యటించి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సెంటర్ పరిశీలించిన అనంతరం గ్రామ పరిసరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో ఉత్తమ విద్యా బోధన అందుతుందని అంగనవాడి పిల్లల సామర్థ్యాలు స్వయంగా పరిశీలించడం జరిగిందని ఉత్తమ విద్యాబోధన అందించిన అంగన్వాడి టీచర్ను, ఆయాను సన్మానించి అభినందించడం జరిగిందని చెప్పారు. అంగన్వాడీలో చదువుకునే పిల్లలకు అత్యుత్తమ బోధనతో పాటు పౌష్టికాహారాన్ని అందిస్తూ. ప్రభుత్వ పాఠశాలలు విద్యా ప్రమాణాలు మెరుగుకు కృషి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం గ్రామంలో పరిటిస్తూ గ్రామాల సచ్చతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు బాధ్యత ఆయన పేర్కొన్నారు. కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హిందీ ఉపాధ్యాయుడు గౌసుద్దీన్‌కు ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని రావినూతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం హిందీ భాషా దినోత్సవం పురస్కరించుకొని హిందీ ఉపాధ్యాయులు ఎండి గౌసుద్దీన్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామాల పుల్లయ్య శాలువతో సత్కరించి, బహుమతిని ప్రధానం చేశారు, ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పుల్లయ్య మాట్లాడుతూ హిందూ యొక్క ప్రాముఖ్యతను గొప్పతనాన్ని వివరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

## నాగులవంచ గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగులవంచ గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అంతకుముందు కార్యాలయంలోని మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ప్రతిజ్ఞ చేసినారు .కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి మల్లెలరవీంద్ర ప్రసాద్, గ్రామ స్పెషలాఫీసర్, గ్రామ కార్యదర్శి చిరంజీవి, గ్రామ పెద్దలు అంబటి శాంతయ్య, వంకాయలపాటి సత్యనారాయణ, ఐకెపి సిబ్బంది మమత, విక్టోరియా, గ్రామపంచాయతీ సిబ్బంది,ఉపాధి కల్పనా సిబ్బంది నాగరాజు, గోపి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎంకు వినతిపత్రం అందించిన ఉపాధ్యాయులు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని




మండల పరిధిలోని నాగులవంచ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు, ఆ పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మణరావు,తదితరులు నాగులవంచ గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కితమ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ,మండలంలో అతిపెద్ద పాఠశాల అయిన మా తమ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత వలన విద్యా బోధన కుంటుపడుతుందని వారు డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకుని వచ్చారు. అందుకు స్పందించిన డిప్యూటీ సీఎం తప్పనిసరిగా ఉపాధ్యాయ పోస్టు భర్తీ చేస్తానని హామీ ఇచ్చారు.

## రుణమాఫీ కానీ రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం

**సర్వేని తనిఖీ చేసిన మధిర ఏడిఏ ఎస్. విజయ చంద్ర**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి, రాపల్లి, గ్రామాలలో రుణమాఫీ కానీ రేషన్ కార్డు లేని రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం బుధవారం మండల వ్యవసాయ అధికారి కొండూరి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగినది. రుణమాఫీ సర్వే లో భాగంగా,మధిర ఏ డి ఏ విజయచంద్ర తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం రేషన్ కార్డు లేని రైతులు ఆయా గ్రామాలలో ధ్రువీకరణ పత్రంతో పాటు, కుటుంబ సభ్యుల ఆధార్ జిరాక్సులు, లోన్ అకౌంట్ జిరాక్సులు, పట్టాదారు పాస్బుక్ నకలు వంటి వివరాలతో మండల వ్యవసాయ అధికారి , వ్యవసాయ విస్తరణ అధికారుల బృందాన్ని సంప్రదించాలి అని ఏడీఏ పేర్కొన్నారు. ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయాల నందు కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, కావున అర్హత ఉన్నటువంటి రైతులు గమనించి సంబంధిత పత్రాలతో వ్యవసాయ శాఖ అధికారుల బృందాన్ని సంప్రదించగలరని ఏడిఏ, తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు షేక్ హుస్సేన్ సాహెబ్, గోగుల హరికృష్ణ , నాగినేని నాగసాయి, గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## రైతు వేదికలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ రైతు వేదికలో జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని మండల విస్తరణ అధికారి కళ్యాణి నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు వంకాయలపాటి సత్యనారాయణ, అంబటి శాంతయ్య, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని మండల తాసిల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు. తాసిల్దార్ కూరపాటి అనంతరాజు జెండాను ఎగరవేసినారు కార్యక్రమంలో గిరధావర్లు రఘు, పగడాల ఉష ,కార్యాలయ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు భాగం ఫౌండేషన్ చేయూత

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



భాగం ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆ సంస్థ వ్యవస్థాపకులు, బోనకల్ మండలం గోవిందపురం (ఏ) గ్రామానికి చెందిన,ఎన్ఆర్ఐ భాగం రాకేష్ పాఠశాల విద్యార్థులకు చేయూతనిచ్చేందుకు ముందుకు వచ్చారు. చింతకాని మండలం, చిన్న మండవ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బుధవారం బెల్టులు, టైలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 9.5 గ్రేడ్ పాయింట్స్ సాధించిన ప్రతి విద్యార్థికి 10 వేలు ప్రోత్సాహక బహుమతిగా అందజేస్తామన్నారు. పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించనున్న ప్రత్యేక తరగతులలో అందించే అల్పాహారానికి ఆర్థిక చేయూతని ఇస్తామన్నారు. ఇదే పాఠశాల నుండి మండల స్థాయిలో ప్రథమ శ్రేణిలో నిలిస్తే మరో 10 వేలు ప్రోత్సాహక నగదు విద్యార్థులకు అందజేస్తామన్నారు. విద్యపై మక్కువతో రాణించే విద్యార్థులకు భాగం ఫౌండేషన్ చేయూతనిస్తుందని పేర్కొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్





తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఆధ్వర్యంలో మంగళవారం మండల అధ్యక్షుడు రావుట్ల వెంకటాచారి,ప్రధాన కార్యదర్శి తాటికొండ విశాజ్ఞాచారి అధ్యక్షతన విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఊరేగింపుగా విశ్వకర్మ చిత్రపటంతో వారి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. మండల అధ్యక్షుడు రావట్ల వెంకటాచారి జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది.రావుట్ల వెంకట చారి,గుగ్గిళ్ళ మాధవాచారి దంపతుల పీటల మీద కూర్చోగా మండల పురోహితులు మేడిపల్లి రామకోట చారి, వజ్రాల రాధాకృష్ణమాచారి విశ్వకర్మ భగవాన్ కి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమం నకు ముఖ్య అతిదులుగా జిల్లా గౌరవ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణచారి,జిల్లా కార్యదర్శి పంతంగి శ్రీనివాసచారి, మండల గౌరవ అధ్యక్షులు సంఘ సీనియర్ సభ్యులు కొండపర్తి వీరభద్రచారి, రెండవ మండల గౌరవ అధ్యక్షులు చిట్యాల రాజయ్యాచారి, మండల సహాయ కార్యదర్శి రావుట్ల లక్ష్మీనారాయణ చారి, రెండవ మండల సహాయ కార్యదర్శి చిట్టోజు కృష్ణామాచారి, మండల ప్రచార కార్యదర్శి బంగారు. అప్పలచారి, మండల కోశాధికారి నంచర్ల బ్రహ్మం (చంటి ) మండల కమిటీ సభ్యులు చిట్టన్నోజు. సతీష్, బంగారు. రామాచారి, నాగేశ్వరచారి, తాటికొండ పుల్లాచారి, కోటేశ్వరాచారి, వెలది రామాచారి, తాటికొండ వెంకటేశ్వర్లు చారి, రావుట్ల బ్రహ్మాచారి, పంతంగి భద్రయ్యాచారి, ఉల్లి లక్ష్మీనారాయణచారి, మోడేపల్లి శ్రేనివాసచారి, తదితరులు పాల్గొన్నారు

# బోర్లంలో గణేష్ మండపం లడ్డు వేలం పాట..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:





బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం లో మాల యువజన సంగం యూత్ పవర్ సొసైటీ గణేష్ మండలి వారు చివరిగణనా దుని నిమజ్జనం సందర్బంగా13001రూ లడ్డు వేలం పాట లో లడ్డు ను సొంతం చేసుకున్న మన్నె సురేష్ సరోజ దంపతులు నిమజ్జనం శోభయాత్ర సందర్బంగా వినాయకుని లడ్డు ను తీసుకున్న సురేష్ కు యూత్సభ్యులు.మాల సంగం పెద్దమనుషులు ఘనంగా సన్మానం చేశారు .ఈ కార్యక్రమం లో మాల సంగం గణేష్ మండలి అధ్యక్షులు బేగరి కొత్తపల్లి సాయిలు, యూత్ పవర్ సొసైటీ అధ్యక్షులు మన్నె ఐకేపీ సాయిలు, మాల సంగం పెద్దలు మన్నె రమేష్, డాక్టర్ సాయిలు, మన్నె చిన్న సాయిలు, బేగరి వెంకట్, రత్నం, మన్నె నాగభూషణం, మద్దెల చెర్వు గంగారాం, బేగరి బలరాం, మన్నె బలరాం, మన్నె విట్టల్, పోతురాజు సాయిలు, చిన్న మాంయ్యోల్లా సాయిలు, బేగరి బాలయ్య, యూత్ సభ్యులు శివ, నాగరాజు, సాయికుమార్, సంగమేశ్వర్, తదితరులు, పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారులచే కుటుంబ నిర్ధారణ కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ రైతు వేదికలో నాగులవంచ గ్రామ రెవెన్యూ పరిధిలో గల నాగులవంచ సీతంపేట చిన్న మండవ రైతులకు సంబంధించి రేషన్ కార్డు లేని రైతు కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం నిర్వహించినారు మొత్తం 326 సభ్యులుగాను 298 మంది కుటుంబ సభ్యుల నిర్ధారణ జరిగింది ఒకే రోజు ఇంత పెద్ద ఎత్తున రైతుల నిర్ధారణ కార్యక్రమాన్ని చేపట్టిన మండల వ్యవసాయ శాఖను పలువురు రైతులు అభినందించారు. ఉదయం నుంచి సాయంత్రం 7:00 వరకు నిర్విరామంగా నిర్ధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పల్లెల నాగయ్య నాగులవంచ విస్తరణ వ్యవసాయ విస్తరణ అధికారిని కళ్యాణి ,రైతు ప్రతినిధులు అంబటి వెంకటేశ్వరరావు, అంబటి శాంతయ్య, వంకాయలపాటి సత్యనారాయణ, కోలేటి నాగేశ్వరరావు, మద్దినేని వెంకటేశ్వరరావు, కొల్లి బాబు, కాటిని పుల్లయ్య, నల్లమోతు శేషయ్య ,నెల్లూరు రమేష్, వంకాయలపాటి వెంకటరమణ, నన్నక అప్పారావు ,ఆలస్యం బసవయ్య,వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
27-05-2024



## కాశీలో ముగిసిన చాతుర్మాస్య దీక్షలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ దండి సుదర్శన పీఠాధిపతి శ్రీ సుదర్శన దండి స్వామిజీ ఆధ్వర్యంలో ఆషాడ శుద్ద పౌర్ణమి జులై నెలలో కాశీ క్షేత్రం లో ప్రారంభించి మూడు నెలల అనంతరం సెప్టెంబర్18 న దీక్షలు ముగించారు. దీక్ష తీసుకొని మూడోసారి చాతుర్మాస దీక్ష ముగించుకొని తిరిగి బాన్సువాడ వస్తున్నరు. కాశీ దండి సుదర్శన స్వామీజీ కాశీలో కాశీ విశ్వేశ్వరుని సన్నిధానంలో మూడోసారి చాతుర్మాస చేసి దిగ్విజయంగా తిరిగి బాన్సువాడకు రావడం స్వామీజీ యొక్క శిష్యులందరూ కూడా ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు స్వామీజీ దర్శనం లేక నాలుగు నెలలు అవుతుందని. శిష్యులందరూ ఆనందంతో స్వామి జీకి స్వాగతం పలకాలని స్వామీజీ ముఖ్య అనుచరులు అందరికీ తెలియపరిచారు.

## ఆయననే సర్పంచ్ ఈయననే జడ్పీటీసీ..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఈయన సర్పంచ్ కావాలంటే ఆయన గ్రామం లో ప్రజల కు దూరం గ ఉండాలి ఫోన్ ల కు రెస్పాండ్ అవ్వకపవడం ఈయన సర్పంచ్ గెలవడానికి మూల కారణాలు అయ్యే అవకాశలు ఉన్నాయి. సర్పంచ్ ఎన్నికల తరువాత జడ్పీటీసీ ఎన్నికలు వచ్చేదాకా ఆయన రంగంలో దిగారు ఫోటో లో ఉండరు సర్పంచ్ ఎన్నికల తరువాత నే ఆయన రంగంలో దిగి జడ్పీటీసీ ఎన్నికల్లో గెలిచే అవకాశాలను పెంచుకుంటారాట.....ఇద్దరు పేరు గాంచిన నాయకులే ప్రజల్లో మంచి పేరు సంపాదించినా నాయకులు ఇద్దరికీ గెలిచే అవకాశలు ఎక్కువగానే ఉన్నాయట. మారి నిజమేనా లేకఇవి పుకార్లు మాత్రమేనా తెలియాల్సి ఉంది.

## నేడే బాన్సువాడలో ఐసిడిఎస్ పోషణ మాస వారోత్సవాలు...

### పిఎస్ఆర్, కేబిఆర్‌ల రాక..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్స్ ఆవరణలో గురువారం ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో పోషణ మాస వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఎఫ్ ఎస్ సి సి డి పి ఓ సౌభాగ్య బుధవారం ఒక ప్రకటన పేర్కొన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు, స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తో పాటు రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజులు ముఖ్య అతిథులుగా విచ్చేసి మార్గదర్శకం చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, సంబంధిత అధికారులు, అందరూ సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## ఎన్‌సిసి విద్యార్థులు ఎంపిక..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో తొలిసారిగా ఎన్సిసి ఎంపికలు నిర్వహించారు డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు 12వ బెటాలియన్ ఎన్సిసి సుబేదార్ అర్బిత్ సింగ్ గుర్జిత్ సింగ్ లో సెలక్షన్ నిర్వహించారు మొత్తం 24 మంది విద్యార్థులు ఎంపికయ్యారు కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాలస్వామి కృష్ణ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్ ఏ ఎన్ఓ పరచంద్ విట్టల్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకునికీ వీడ్కోలు పలికిన విద్యార్థులు

### శ్రీ మంజీర స్కూల్ ఇంగ్లీష్ మీడియం

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ జిల్లా నిజాంపేట మండలంలో గల శ్రీ మంజీరా స్కూల్ ఇంగ్లీష్ మీడియంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్న పిల్లలు బాల బాలికలు. విద్యార్థి విద్యార్థునూలు ఆటపాలతో వారి చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. బాయ్ బాయ్ గణేశ అంటూ నినాదాలు చేస్తూ 11 రోజుల పూజలు గావించిన వినాయకుని గంగమ్మ ఒడికి చేర్చారు ఈ కార్యక్రమంలో శ్రీ మంజీర స్కూల్ ఇంగ్లీష్ మీడియం -నిజాంపేట్ ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ కరెస్పాండంట్ శ్రీశైల పాఠశాల ఉపాధ్యాయ బృందం :స్వప్న, శారద, సంపూర్ణ, సౌజన్య,భవాని, అఖిల, సోనీ, అఖిల,మధు. పాఠశాల భోధనేతర సిబ్బంది సంతోష్, మహేష్, స్వామిగౌడ్, చంద్రం, లక్ష్మి, జయమ్మ పాల్గొన్నారు.




# కార్మికుని మృతిని గని ప్రమాదంగా గుర్తించాలి

### యాజమాన్యం నిర్లక్ష్యం మూలంగానే కార్మికుని మృతి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి/మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సింగరేణి ఏరియాలోని కేకే 5 గనిలో మ్యాన్ రైడింగ్ నుంచి పడి మృతి చెందిన కోల్ కట్టర్ కార్మికుడు మోకనపల్లి లక్ష్మణ్ మృతికి యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని, కార్మికుని మృతికి సింగరేణి యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించి, గని ప్రమాదంగా పరిగణించి, మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఏరియా లోని కేకే5 గనిపై కార్మీకుని మృతికి యాజమాన్యమే బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ అన్ని కార్మిక సంఘాలతో కలిసి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజ్ గోపాల్, వివిధ కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, భూగర్భగనిలో మ్యాన్ రైడింగ్ పై నుండి పడి మృతి చెందినందున కార్మికుని మృతిని గని ప్రమాదంగా గుర్తించాలని డిమాండ్ చేశారు. గని ప్రాంగణంలో స్ట్రెక్చర్ సైతం లేకపోవడం దురదృష్టకరమని, గనిలో స్ట్రెక్చర్ అందుబాటులో లేకపోవడం గని అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని, రక్షణ చర్యలు చేపట్టాల్సిన యజమాన్యం నామమాత్రం సేఫ్టీ సమావేశాలు నిర్వహిస్తూ, రక్షణను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. గనులలో ఎప్పుడు ఏ ప్రమాద వార్త వినవలసి వస్తుందోననే అధికారులు గనులపై అంబులెన్సులు అందుబాటులో ఉంచేందుకు యాజమాన్యం అంగీకరిస్తూ గతంలో ఒప్పందం జరిగినప్పటికీ, అంబులేన్సులు ఎందుకు అందుబాటులో ఉంచడం లేదని ప్రశ్నించారు. కనీసం డిస్పెన్సరిలో రాత్రి విధులు నిర్వహించేందుకు అత్యవసర వైద్యుని ఎందుకు నియమించలేదని యాజమాన్యాన్ని నిలదీశారు. భూగర్భ గనిలోనే కార్మికుడు మృతి చెందినందున కార్మికుని మృతిని గని ప్రమాదంగా గుర్తించి, అతని కుటుంబానికి రావాల్సిన అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలను అందించి, మృతి చెందిన కార్మికుడు లక్ష్మణ్ కుటుంబంలో ఒకరికి సూటబుల్ జాబ్ అందజేయాలని, అదేవిధంగా గనుల్లో రక్షణ చర్యలు పటిష్టం చేయాలని డిమాండ్ చేశారు. గని ప్రమాదంలో కార్మికుడు మృతి చెందుతే కార్మికుని కార్మికుల ఓట్లతో గెలుపొందిన ఏ ఒక్క ప్రజా ప్రతినిధి స్పందించి, కార్మికుని కుటుంబాన్ని ఓదార్చడం, ధైర్యం చెప్పడం చేయలేదన్నారు. ఇప్పటికైనా సింగరేణి వ్యాప్తంగా గెలుపొందిన కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు స్పందించి రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు చేసి, సింగరేణి యాజమాన్యం బ్యాంకు ఇచ్చే నష్టపరిహారమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం సైతం ప్రమాదంలో మృతి చెందిన కార్మికుడికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సంఘటన స్థలానికి ఈ ఆందోళన కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు శైలేంద్ర సత్యనారాయణ, భీమనాథుని సుదర్శన్, ఐఎన్టియుసి నాయకులు కాంపెల్లి సమ్మయ్య, దేవి భూమయ్య, రాంశెట్టి నరేందర్, హెచ్ఎంఎస్ నాయకులు పార్వతి రాజిరెడ్డి, సిఐటియు నాయకులు సాంబారు వెంకటస్వామి, అల్లి రాజేందర్, టిబిజికేఎస్, ఇతర కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు. కాగా జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావు పేట గ్రామంలో నిర్వహించిన మృతి చెందిన కోల్ కట్టర్ కార్మికుడు లక్ష్మణ్ అంతక్రియలో సిఐటియు నాయకులు ఎస్ వెంకటస్వామి, అల్లి రాజేందర్ లు పాల్గొని, లక్ష్మణ్ భౌతిక కాయానికి పూలమాలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.



## లడ్డును దక్కించుకున్న ముస్లిం యువకుడు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసుల్లాబాద్ మండలంలోని సంఘం గ్రామంలో శ్రీ ఆంజనేయ గణేష్ మండలి ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడి మండపం వద్ద మంగళవారం రాత్రి లడ్డూ వేలం నిర్వహించారు. ఈ వేలం పాటలో అదే గ్రామానికి చెందిన చాంద్ అనే ముస్లిం యువకుడు 7100 కు లడ్డు దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా గణేష్ మండలి సభ్యులు గొల్ల కిషన్ యాదవ్ చాంద్ ని సన్మానించి లడ్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండపం నిర్వాహకులు గ్రామస్తులు, యువకులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఐటిఐ లో అడ్మిషన్ల కొరకు దరఖాస్తులు ఆహ్వానం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

మండల కేంద్రం లోని ప్రభుత్వ ఐటిఐ నందు ఆగస్టు, 2024 సెషన్ కొరకు ఎన్సివిటి ప్యాట్రాన్ కింద వివిధ ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ ట్రేడ్స్ లలో శిక్షణ పొందేందుకు మిగిలిన సీట్లకు నాలుగో దఫా అడ్మిషన్ల కొరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని పట్టణ ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ జి దేవానంద్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణ ప్రభుత్వ ఐటిఐ లో డ్రాఫ్ట్ మెన్, సివిల్ ట్రేడులలో మాత్రమే సీట్లు కలవని, నాలుగో దశ అడ్మిషన్ రిజిస్ట్రేషన్ కు కొరకు సెప్టెంబర్ 11 నుండి సెప్టెంబర్ 20 వరకు అన్ లైన్ లో దరఖాస్తులను దాఖలు చేయాలని సూచించారు. పదో తరగతి మార్కులు, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రతిపాదికన ఎంపిక ప్రక్రియ జరుగుతుందని,అభ్యర్థులు http://iti.telangana.gov.in వెబ్ సైట్ నందు సంబంధిత ధృవపత్రాలతో అన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇది వరకే దరఖాస్తు చేసుకున్న వారు కేవలం ఒపీనియన్స్ సమర్పిస్తే సరిపోతుందన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌నూ కలిసిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి



బుధవారం మెదక్ జిల్లా కుల్చారం మండలం రంగంపేట శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి ఆశ్రమానికి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ సందర్శించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. స్వామి చాతుర్మసా దీక్ష సందర్భంగా ఆశ్రమంలో పౌర్ణమి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించగా స్పీకర్ ప్రసాద్ ప్రత్యేక పూజల్లో పాల్గొనడానికి స్పీకర్ విచ్చేయగా అర్చకులు వేదమంత్రాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి ఉన్నారు.

## రేపటి నుంచి సివిల్స్ మెయిన్ పరీక్షలు

**హైదరాబాద్:** కేంద్ర ప్రభుత్వ సర్వీసుల్లోని ఉద్యోగాల భర్తీకి యూపీఎస్సీ నిర్వహించే సివిల్స్ మెయిన్ పరీక్షలు ఈ నెల 20 నుంచి 29 వరకు జరుగనున్నాయి. ఉ. 9 గంటల నుంచి మ.12 గంటల వరకు, మ. 2 : 30 గంటల నుంచి సా. 5 : 30 గంటల వరకు ఈ పరీక్షలను నిర్వహిస్తారు. ఈ నెల 20, 21, 22, 28, 29 తేదీల్లో దేశవ్యాప్తంగా 24 పట్టణాల్లో ఈ పరీక్షలను నిర్వహించనున్నారు. హైదరాబాద్‌లో ఈ పరీక్షల కోసం 6 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేయగా, 708 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షకు 30 నిమిషాల ముందే అభ్యర్థులు పరీక్షాకేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు.

## బాన్సువాడలో ఘనంగా లంబోదరుడికి వీడ్కోలు

### చిన్నారుల నృత్యాలు.. మహిళల కోలాటాల మధ్య.. గంగమ్మ ఒడిలోకి చేరిన గణనాథుడు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

పార్వతీ పరమేశ్వరుని వదిలి భూలోకానికి వచ్చిన ఆ లంబోదరుడికి నవరాత్రులు ఘనంగా పూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలు, భజనలు, కీర్తనలతో పల్లె నుంచి పట్నం వరకు అంగరంగ వైభవంగా పూజలు అందుకున్న ఆ లంబోదరునికి మంగళవారం డీజే పాటలు మధ్య చిన్నారులు, యువకులు, మహిళల, నృత్యాలు కోలాటాల మధ్య ఆలంబోదరునికి వెళ్లిరా నాయనా.... మళ్లీ వచ్చే సంవత్సరం మళ్లీ రా... అంటూ వీడిపోలు పలుకుతూ గంగమ్మ ఒడిలోకి చేర్చారు. ఉదయం నుంచి వాహనాలను అందంగా తీర్చిదిద్ది, ఆ వాహనాలలో గణనాథుని కూర్చోబెట్టి, ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. గణపతి పప్పా మోరియా అంటూ ఆ గణనాథునికి నేత్రపర్వంగా గ్రామాలలో, పట్టణాలలో, శోభయాత్ర నిర్వహించారు. అడుగడుగు నా ఆ గణనాథునికి మహిళలు మంగళహారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మళ్లీ రావయ్యా గణనాథా అంటూ వేడుకుంటూ నవరాత్రులు పూజలు అందుకున్న ఆ గణనాథునికి గంగమ్మ ఒడిలోకి చేర్చారు. బాన్సువాడ డివిజన్ కేంద్రంతో పాటు పరిధిలోని అన్ని మండలాలలో, గ్రామాలలో, వీధి వీధి, వాడ వాడ, గణపయ్యకు నవరాత్రులు పూజలు చేసి స్థానిక చెరువులలో నిమజ్జనం చేశారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా ఇలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా స్థానిక పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన బంధ బస్తు మధ్య పండుగ ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చూశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండపాల నిర్వాహకులు యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ పాఠశాలలో పిజిటి పోస్టుకు దరఖాస్తుల చేసుకోగలరు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ(మోడల్) పాఠశాలలో హవర్లీ బేసిడ్ ప్రతిపాదకన భర్తీ చేయనున్న సివిల్ పిజిటి పోస్టుల భర్తీకై అర్హులైనా, ఆసక్తి కల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగలరని పాఠశాల ప్రిన్సిపాల్ సార తస్నీమ్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎంఏ పొలిటికల్ సైన్స్, బిఈడి పూర్తిచేసిన ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటా ఫారంతో పాటు సంబంధిత విద్యార్హతల జిరాక్స్ కాపీలతో సెప్టెంబర్ 24లోపు పాఠశాలలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## వినాయక మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



పట్టణంలోని ఎస్వి టెంపుల్ ఏరియాలో ఓం శ్రీ వరసిద్ధి వినాయక మండలి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్ర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత 10 సంవత్సరాలుగా హిందూ, ముస్లిం, క్రిస్టియన్‌లు ఐక్యమత్యంతో ఏరియాలో వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవడం విశేషం. ఏరియాలోని హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు అందరూ కలిసి మెలిసిగా వినాయక నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటున్నారు. గణేష్ నిమజ్జనం అనంతరం వినాయక మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిం చడం ఆనవాయితీగా వస్తోంది. ఈసందర్భంగా పలువురు మతసామరస్యాలకు ప్రతీకగా హిందూ,ముస్లింలు ఐక్యమత్యంతో వేడుకలు నిర్వహించుకోవడం అభినందనీయమని కమిటీ సభ్యులను అభినందించారు. ఈకార్యక్రమంలో వినాయక మండలి కమిటీ సభ్యులు జాడ క్రాంతి కుమార్,మహ్మద్ ఖాసీం, రాంసింగ్, మేకల సాయికుమార్, రాం ఓవదేశ్, కిందింటి కుమార్ ,మేకల అరుణ్, దేశమల్ల సిద్దార్థ, భీమా గణేష్, జాడ కీర్తి కుమార్, ఐలవేన ఈశ్వర్, జూపాక రేవంత్, సతీష్, కౌట్ల వెంకటేష్, భీమా గణేష్,రాజు శర్మ, శివ శర్మ,మహిళలు, భక్తులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో అభ్యంతరాలను తెలియజేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి



గ్రామ పంచాయతీల్లో గల వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను రూపొందించి, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించిన ఈ జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. బుధవారం నాడు, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో డిపిఓ యాదయ్య తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల తరువాత మండలాల డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు జరగవచ్చని తెలిపారు. ఇప్పటికే డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించామని , వాటిని పరిశీలించి, వాటిలో అభ్యంతరాలను తెలియజేయాలని, తద్వారా ఓటర్ల వివరాల్లో ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే చేయవచ్చని, ఇంతకుముందు అసెంబ్లీ, పార్లమెంట్, ఎంఎల్సీ ఎన్నికల వలె ఈ గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ సహాయ సహకారాలు అందించాలని వివిధ పార్టీల ప్రతినిధులను కోరారు.

## బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణా విమోచన దినోత్సవం...

**పంచాయతీ కార్మికులకు బట్టల పంపిణీ...**

**హాజరైన జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి..**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



తెలంగాణ విమోచన దినోత్సవాన్ని మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఎడపల్లి మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయం,జాన్కంపేట్ ,కుర్న పల్లి, మంగళ్పహాడ్ తదితర గ్రామాలలో బిజెపి కార్యకర్తలు జాతీయ జెండాను ఎగురవేసి విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మోడీ జన్మదినం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకుని జన్మదిన సంబరాలు జరుపుకున్నారు. అలాగే ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన బీజేపీ నాయకుడు రాంచందర్ ఆధ్వర్యంలో ఎడపల్లి, జాన్కంపేట్ గ్రామ పంచాయతీ కార్మికులకు బట్టల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డిలు జిపి కార్మికులకు బట్టలు పంపిణీ చేసి పూలమాలలతో సత్కరించారు. సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి మాట్లాడుతూ... బ్రిటిష్ పాలన అంతమై భారతీయులందరూ సంబరాలు జరుపుకుంటున్నా హైదరాబాద్ సంస్థానంలో ప్రజలు మాత్రం స్వాతంత్ర సంబరాలకు దూరంగా ఉన్నారని దీనికి కారణం హైదరాబాద్ నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ అని పేర్కొన్నారు. హైదరాబాద్ నవాబు ఆగడాలను సహించని అప్పటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా 1948లో భారత సైన్యంతో "పోలీస్ యాక్షన్" పేరిట హైదరాబాద్ సంస్థానాన్ని ముట్టడించడంతో సెప్టెంబర్ 17న నిజాం నవాబు లొంగిపోయాడని అన్నారు. దీంతో 17వ తేదీన తెలంగాణ విమోచన దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీకన్వీనర్ కూరెళ్ళ శ్రీధర్, మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రకరణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, మండల నాయకులు లక్ష్మణ్ గౌడ్, సృజన్, సూరకిరణ్,గెంటె శ్రీనివాస్ యాదవ్,కంజరి అభినవ్,కంజరి ప్రదీప్,ద్యాకం సాయిలు,శివ చైతన్య,ప్యాట గంగాధర్, భట్టు రాజు, సాయి, వెంకటేష్, ప్రేమ్ కుమార్, నర్సింలు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ వసతి గృహాల పనితీరు మెరుగుపడాలి

**ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**హాస్టళ్ల నిర్వహణ తీరుపై సంక్షేమ అధికారులతో సమీక్ష**

**నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల పనితీరు మెరుగుపడేలా సంక్షేమ శాఖల అధికారులు అంకితభావంతో కృషి చేయాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు హితవు పలికారు. విద్యా వ్యవస్థను పటిష్టపర్చడం ద్వారా విద్యార్థులకు చక్కటి భవిష్యత్తును అందించాలన్న ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల నిర్వహణ తీరుతెన్నులపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో బుధవారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. హాస్టళ్లలో నెలకొని ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకుని, గడిచిన మూడు సంవత్సరాల నుండి పదవ తరగతి వార్షిక పరీక్షల్లో సాధించిన ఉత్తీర్ణత గురించి ఒక్కో హాస్టల్ వారీగా వివరాలు ఆరా తీశారు. ఇటీవలే జిల్లా ఉన్నతాధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లు తదితరులు హాస్టళ్లను తనిఖీ చేసిన సందర్భంగా గమనించిన లోటుపాట్లను ప్రస్తావిస్తూ, వాటిని చక్కదిద్దుకోవాలని సూచించారు.

**ఉజ్వల భవిష్యత్తు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.., సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులకు చక్కటి భవిష్యత్తును అందించాల్సిన గురుతర బాధ్యత సంక్షేమ అధికారులపై ఉందన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కించుకునేలా విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలన్నారు. కేవలం సగటు ఉత్తీర్ణతతోనే సరిపెట్టుకోకుండా, ప్రతి విద్యార్థి మెరిట్ సాధించేలా చొరవ చూపాలని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన నాటి నుంచే చక్కటి ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఉపయోగకరంగా, సౌకర్యవంతంగా ఉండే బ్రాండెడ్ వస్తువులనే వినియోగించాలన్నారు. ప్రతి వసతి గృహంలో సరిపడా తాగునీరు, ట్యూబ్ లైట్లు, ఫ్యాన్ లు అందుబాటులో ఉండాలని, టాయిలెట్స్, వాష్ ఏరియా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా మౌలిక సదుపాయాల కొరత నెలకొని ఉంటే, ప్రభుత్వ పరంగా సౌకర్యాల కల్పనకు తాము చొరవ చూపుతామని, విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన బోధన అందేలా సంక్షేమ అధికారులు కృషి చేయాలని అన్నారు. ప్రైవేట్ బడులతో పోలిస్తే ప్రభుత్వ విద్యా సంస్థలలో పనిచేసే అధ్యాపకులు, వసతి గృహాల సంక్షేమ అధికారులు ఎక్కువ ప్రతిభ కలిగి ఉంటారని, తదనుగుణంగా విద్యార్థుల భవితవ్యాన్ని తీర్చిదిద్దేందుకు అంకితభావంతో కృషి చేయాలని సూచించారు.

**భోజన వసతి సౌకర్యాల విషయంలో పకడ్బందీ పర్యవేక్షణ జరపాలి..**

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ.. అన్ని హాస్టళ్లు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలలో పిల్లలకు నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యా బోధన, సరైన వసతి సదుపాయాలు అందుబాటులో ఉండేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని సంక్షేమ అధికారులను ఆదేశించారు. తనతో పాటు జిల్లా అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, ఈ సందర్భంగా ఎక్కడైనా నిర్వహణపరంగా లోపాలు వెల్లడైతే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులకు ఏ చిన్న ఇబ్బంది సైతం తలెత్తకుండా సమర్థవంతంగా వసతి గృహాలను నిర్వహించాలని, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. విద్యార్థులకు అందించే భోజనం కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, నాణ్యమైన సరుకులు, కూరగాయలను వినియోగించాలని హితవు పలికారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రబలేందుకు ఆస్కారం ఉన్నందున విద్యార్థులు ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. జ్వరం, ఇతర అనారోగ్య సమస్యలతో ఎవరైనా అస్వస్థతకు గురైతే వెంటనే వైద్యాధికారిని సంప్రదించి చికిత్స చేయించాలని, పై అధికారులకు సమాచారం తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి హాస్టల్ లో ఎల్లవేళలా అధికారులు, సిబ్బంది స్థానికంగా అందుబాటులో ఉంటూ పర్యవేక్షణ జరపాలని, రాత్రి వేళల్లోనూ తప్పనిసరిగా హాస్టల్ లోనే ఉండాలని సూచించారు. ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్ళు, కళాశాలల పనితీరును క్రమం తప్పకుండా సమీక్షిస్తూ, ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని, ఈ సందర్భంగా ఎక్కడైనా లోటుపాట్లు జరిగినట్లు తేలితే బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార సంస్థల ఫెడరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, సంక్షేమ శాఖల అధికారులు, ఆర్.సీ.ఓలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

## మంగల్ పహాడ్ లో సార్వజనిక్ గణేష్ నిమజ్జన శోభయాత్ర

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలం మంగల్ పాడ్ గ్రామంలోని శ్రీ సార్వజనిక్ గణేష్ మండలి, గ్రామ కమిటీ వారి ఆధ్వర్యంలో 11రోజుల పాటు గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రతిరోజు పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి గణనాథునికి ప్రత్యేక కుంకుమ అర్చన,హారతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని సార్వజనిక్ గణేష్ ఉత్సవ మరియు గ్రామకమిటీ కార్యదర్శి చేపూరి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈసందర్భంగా మంగళవారం గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు మద్ద పురుషోత్తం,చేపూరి శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ... శ్రీసార్వజనిక్ గణేష్ మండపం వద్ద మంగళవారం చివరిరోజు కావడంతో భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. 11రోజుల పాటు దేదివ్యమానంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్దలతో జరుపుకోవడం జరిగిందని అన్నారు. మంగళవారం శ్రీ సార్వజనిక్ గణేష్ గణనాథున్ని ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్ రథంలో ప్రతిష్టించి డిజె పాటలు,డప్పు చప్పుళ్లతో యువకుల నృత్యాలు,కేరింతల మధ్య నిమజ్జన శోభయాత్ర కొనసాగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సార్వజనిక్ గణేష్ మండలి మరియు గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్ద పురుషోత్తం,ఉపాధ్యక్షుడు సుంకరి లక్ష్మణ్,సెక్రెటరీ చేపూరి శ్రీనివాస్ గౌడ్,కోశాధికారి వడ్ల గంగరాజులు,సభ్యులు అర్గుల నాగరాజ్, మాణిక్యాల సురేష్ గౌడ్,బాబన్న,గంగాధర్,దెగ్లూరు శంకర్,గాంధారి సురేష్,గ్రామ పెద్దలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానానికి రూ.11వేల విరాళం అందజేసిన బాగేపల్లి వాసులు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

అన్నదానం కోసం రెంజల్ మండలంలోని బాగేపల్లి గ్రామనికి చెందిన దంపతులిద్దరు విరాళం అందజేశారు. ఎడపల్లి మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ మందిరంలో గత రెండు సంవత్సరాలుగా ప్రతీ మంగళవారం అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు,అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు ఎడపల్లి రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ప్రతి మంగళవారం చేపట్టే అన్నప్రసాద వితరణ కోసం రెంజల్ మండలం బాగేపల్లి గ్రామానికి చెందిన శారద,హన్మాండ్లు గౌడ్ దంపతులు రూ.11వేలను ఆలయ కమిటీకి మంగళవారం అందజేశారని తెలిపారు. అలాగే రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటికీ అధ్యక్షులుగా నియామకమై రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎల్లమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు ఆర్.ఎల్లాగౌడ్ ను శాలువ కప్పి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం నాయకులు నటరాజ్ గౌడ్,పుట్ట,నర్సగౌడ్,మల్లాగౌడ్ పుట్ట నర్సగౌడ్, చంద్రగౌడ్, దయానంద్ గౌడ్,ఆర్.స్వామి గౌడ్,పుట్ట అశోక్ గౌడ్,తదితరులున్నారు.



## పాత విద్యాశాఖ కార్యాలయ స్థలాన్ని కేటాయించండి

**బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి వినతి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గల పాత విద్యాశాఖ కార్యాలయ స్థలాన్ని జిల్లాకోర్టు అవసరాలకు అనుగుణంగా కేటాయించాలని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డికి వినతి పత్రం ద్వారా కోరారు. తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజెందర్ రెడ్డి, బార్ ఉపాధ్యక్షుడు రాజు, కోశాధికారి దీపక్, సీనియర్ న్యాయవాదులు మంచికంటి గోవర్ధన్, ఆకుల రమేష్, రాజేశ్వర్ రెడ్డి, ఎర్రం గణపతి, శ్రీహరి ఆచార్య, రాజలింగం, గడుగు గంగాధర్ లతో కూడిన ప్రతినిధి బృందంతో కలిసి సుదర్శన్ రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. జిల్లాకోర్టు ప్రాంగణంలో కక్షిదారుల ప్రయోజనాల దృష్ట్యా కోర్టుల సంఖ్య పెరగడం, దానికి అనుగుణంగా కక్షిదారులు పెరగడం మూలంగా తీవ్రమైన ట్రాఫిక్ ఒత్తిడికి గురికావడం జరుగుతున్న దని జగన్ ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. జిల్లా జ్యుడిషియరిలో పొక్సో కోర్టు, రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, ఉమెన్స్ కోర్టులు దానికి అనుగు ణంగా న్యాయమూర్తులు ఉండటం, న్యాయ సిబ్బంది పెరగడం మూలంగా ప్రస్తుతం ఉన్న జిల్లాకోర్టు అవరలోని స్థలం సరిపోవడం లేదని విన్నవించారు. న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు ఓపెన్ స్థలం లేకపోడంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లాకోర్టుకు ఆనుకుని ఉన్న పాత విద్యాశాఖ కార్యాలయ ఖాళీ స్థలం జిల్లా జ్యుడిషియరికి కేటాయించే విదంగా కృషి చేయాలని జగన్ కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సానుకూలంగా స్పందించి జిల్లా వాసిగా, జిల్లాకోర్టు అవసరాలకు, న్యాయవాదుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి న్యాయం చేస్తానని తెలిపారు.

TIMES OF VARTHA (19-09-2024)MADD_times of varha main (13-2).qxd 9/19/2024 4:11 AM Page 6





# ఖబడ్దార్ బిజెపి నాయకుల్లారా

### రాహుల్ గాంధీ పై నోటికి వచ్చిందల్లా మాట్లాడితే నాలుకలు చీరేస్తాం

### తీవ్రంగా హెచ్చరించిన కార్పొరేటర్ గడుగు రోహిత్, ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణు రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



రాహుల్ గాంధీ పై ఢిల్లీ మాజీ ఎమ్మెల్యే బిజెపి నాయకుడు తర్వీందర్ సింగ్ మార్వా, కేంద్ర మంత్రి రవనీత్ బిట్టు బెదిరింపులకు నిరసనగా టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్, ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి సూచనల మేరకు ఈ బెదిరింపులను ఖండిస్తూ తర్వీందర్ సింగ్ మార్వా, రవనీత్ బిట్టుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర అధ్యక్షుడు యడవల్లి వెంకటస్వామి ఇచ్చిన పిలుపు మేరకు ఎన్ ఎస్ యు ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరద బట్టు వేణు రాజ్, కార్పొరేటర్ గడుగు రోహిత్, యువజన కాంగ్రెస్ నాయకులు నవాజ్ మోయిన్ రషీద్ తో కలిసి నగరంలోని ఎన్.టి.ఆర్ చౌరస్తాలో బిజెపి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గడుగు రోహిత్, వరద బట్టు వేణు రాజ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో విమర్శలు ప్రతి విమర్శలు ఉండాలి కానీ చౌకబారు వ్యాఖ్యలు సరికాదని ఆయన అన్నారు. బిజెపి ఢిల్లీ మాజీ ఎమ్మెల్యే తర్వీందర్ సింగ్ మార్వా, కేంద్ర మంత్రి రవనీత్ బిట్టు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, బిజెపి నాయకులు ఒకరేమో రాహుల్ గాంధీ ఇలాంటివి మానుకో లేకపోతే రాబోయే కాలంలో మీ నానమ్మమ్మకి పట్టిన గతి మీకు కూడా వస్తుంది అని బహిరంగంగా హెచ్చరించడం, మరోవైపు ఒక కేంద్రమంత్రి హోదాలో ఉండి లోక్ సభ ప్రతిపక్ష ప్రతిపక్ష నాయకుడైన రాహుల్ గాంధీని ఉగ్రవాదితో పోల్చడం హేయమైన చర్యగా అభివర్ణించారు. దేశంలో రాహుల్ గాంధీకి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక అక్కసుతో బిజెపి అగ్ర నాయకులు ఇలాంటి కొంతమంది చెంచాలతో చౌకబారు వ్యాఖ్యలు చేయిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కేంద్రమంత్రి రవనీత్ బిట్టు రాహుల్ గాంధీ దేశంలో నెంబర్ వన్ ఉగ్రవాది అని కామెంట్ చేశాడని కాంగ్రెస్ లో ఉన్నప్పుడు రాహుల్ గాంధీ ఉగ్రవాదిలా కనబడలేదా అని ఆయన ప్రశ్నించారు. కేంద్ర మంత్రి పదవికి ఆశపడి కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసి బిజెపి పార్టీలో చేరి ఇప్పుడు ఆ పదవి కాపాడుకోవడానికి బిజెపి అగ్ర నాయకుల మెప్పు పొందడానికి నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకోసారి రాహుల్ గాంధీ పై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే కేంద్రమంత్రి అని కూడా చూడకుండా చెప్పులతో దాడి చేస్తామని ఆయన అన్నారు. మరో నాయకుడు మాట్లాడుతూ మీ నాయనమ్మకు పట్టిన గతే నీకు పడుతుందని రాహుల్ గాంధీ ని హెచ్చరించడం బిజెపి హింసా వాద రాజకీయాలకు నిదర్శనమని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ నానమ్మ, వారి తండ్రి రాజీవ్ గాంధీ దేశంలో శాంతిని నెలకొల్పే క్రమంలో ఉగ్రవాదుల చేతిలో హతమయ్యారని, వారి త్యాగం చరిత్రలో నిలిచిపోతుందని, వారు బిజెపి నాయకుల లాగా దేశంలో మత కల్లోలాలు సృష్టించి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ఏనాడు వారు రాజకీయ పబ్బం గడుపుకోలేదని ఆయన ధ్వజమెత్తారు. గత కొంతకాలంగా రాహుల్ గాంధీ బిజెపి ప్రభుత్వ విధానాలను ఎండగట్టి ప్రజల పక్షాన నిలబడి దేశ భవిష్యత్తు కోసం ఆలోచిస్తున్నారని, ఇందులో భాగంగా దేశంలో బిజెపి హయాంలో పెరిగిపోతున్న నిరుద్యోగం, అవిద్య, సామాజిక అసమానతలు, మత విద్వేషాలు, మహిళల పై జరుగుతున్న అకృత్యాలు, మణిపూర్ అల్లర్ల గురించి బిజెపి ప్రభుత్వాన్ని నిలదీయడమే కాకుండా దేశంలో కార్పొరేట్ శక్తులకు 16 లక్షల కోట్ల రుణమాఫీ, ఆదానికి చెందిన సంస్థలకు ఎయిర్ పోర్ట్, పోర్ట్, గనులు, రహదారుల నిర్మాణం వంటి ప్రాజెక్టులు ఇవ్వడాన్ని తీవ్రంగా ప్రశ్నించడంతో బిజెపి దగ్గర సమాధానాలు లేక ఉక్కిరి బిక్కిరి అయిపోతుందని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ విదేశాల్లో మన దేశం గురించి వాస్తవాలు మాట్లాడినందుకు ఆ వాస్తవాలు మింగుడు పడని బిజెపి నాయకులు రాహుల్ గాంధీ వ్యాఖ్యలను వక్రీకరించి దేశానికి, ఒక మతానికి వ్యతిరేకంగా మాట్లాడారని అసత్య ప్రచారాలకు తెరలేపారని, అవి అసత్య ప్రచారాలను ప్రజలు గ్రహించి రాహుల్ గాంధీ మాట్లాడింది నిజమని ఆయనకు మద్దతుగా నిలిచారని, దీంతో బిజెపి నాయకులు విచక్షణ కోల్పోయి తాము ప్రజాస్వామ్యంలో ఉన్నామనే విషయాన్ని మర్చిపోయి రాహుల్ గాంధీని బదిరింపులకు గురి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. రాహుల్ గాంధీ పై ఢిల్లీ మాజీ ఎమ్మెల్యే బిజెపి నాయకుడు తర్వీందర్ సింగ్ మార్వా, కేంద్ర మంత్రి రవనీత్ బిట్టు చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని రాహుల్ గాంధీకి బే షరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాదిమంది ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలతో మీ ఇళ్లను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నిఖిల్ రెడ్డి, నరందీప్, రాహుల్, బన్నీ, శిరోజ రెడ్డి, కాసిఫ్, అక్రమ్, మతిన్. ముబషీర్, సాహిబ్, కామిల్, సుఫిన్, తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహార లోపంతో చిన్నారులు బరువు తక్కువ.. సిడీపీఓ జానకి

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి





పోషకాహార లోపంతో చిన్నారులు బరువు తక్కువగా ఉంటారని,చిన్నారులు వయస్సుకు, ఎత్తుకు తగ్గ బరువుంటే ఆరోగ్యంగా ఉన్నట్లని బోధన్ ఇంచార్జి సిడీపీఓ జానకి అన్నారు. ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం బరువు తక్కువగా ఉన్న చిన్నారులను గుర్తించి వైద్యులతో పరీక్షలు నిర్వహించారు. ప్రతీ నెలా 0నుండి 5సంవత్సరాల లోపు పిల్లల బరువులు తూచి తక్కువ బరువున్న చిన్నారులను స్యామ్, మామ్ పిల్లలుగా వర్గీకరించడం జరిగుతుందని అన్నారు.పిల్లలకు పోషకాహార లోపం వల్ల వయస్సుకు, ఎత్తుకు తగ్గ బరువు లేకుండా పోతున్నారని అన్నారు.డబ్ల్యూహెచ్ఓ సూచనల ప్రకారం ప్రతీ చిన్నారిని నెలనెలా బరువును గుర్తించడం జరుగుతుందని అలాంటి చిన్నారులకు వైద్యాధికారులతో పరీక్షలు జరిపించి తల్లులకు తగు సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ షాహిస్తా ఫిర్దౌస్, ఐసీడీఎస్ మండల సూపర్వైజర్ విజయరాణి, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం లు తదితరులు ఉన్నారు.

## బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



టైమ్స్ ఆఫ్ వార్త – మాక్లూర్

బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం మాక్లూర్ మండల మానిక్ బండార్ గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షులు రామావత్ సురేష్ అధ్యర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ, .గ్రామాలలో ప్రజలు బీజేపీ మెంబర్ షిప్ తీసుకోవటానికి సిద్ధంగా యున్నారని, బీజేపీ కార్యకర్తలు, నాయకులు ఇంటింటికి వెల్లి, రికార్డ్ స్థాయిలో మెంబర్ షిప్ చేస్తున్నామని అన్నారు .మనదేశప్రధాని నరేంద్రమోడీ 10 సంవత్సరాలనుండి,ఎన్నో సంక్షేమ పతకాలు ప్రవేశపెట్టి, ప్రతి గడపగడపకు చేరేవిందంగా ఆచరణలో పెట్టారని అన్నారు.కనుక మోదీ ప్రభుత్వాన్ని బలపరచటానికి పెద్దమొత్తం లో బిజేపీసభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో ఈయనతోపాటు మండల. ప్రధాన కార్యదర్శి చింత ప్రవీణ్ రెడ్డి, అధికారప్రతినిధి అశోక్ చౌహన్,సీనియర్ నాయకులు శివలాల్, బొల్లి రాజేశ్వర్ మానిక్ బండార్ తాండా బూత్ అధ్యక్షులు వినోద్ నాయక్ తదితరులు ఉన్నారు.

## అవార్డు అందుకున్న వారిని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో అవార్డులు సాధించాలి

### నిజామాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కే. జానీరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ


తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలు విధులు నిర్వర్తిస్తున్న వారు వారి సేవలకు గాను సంస్థ గుర్తించి అందజేసిన అవార్డులను అవార్డు గ్రహీతలను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ప్రతి ఒక్కరు అవార్డులు సాధించాలని నిజామాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కే. జానీరెడ్డి సూచించారు. నిజామాబాద్ రీజియన్ స్థాయిలో నిజామాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్, డిప్యూటీ రీజనల్ మేనేజర్ ఆధ్వర్యంలో బోధన్ డిపో లో మొదటి త్రైమాసికంలో ఏప్రిల్ నుంచి జూన్ వరకు జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ప్రగతి చక్రం అవార్డ్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కె. జానిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనపర్చిన ఉద్యోగులను అభినందిస్తూ, నగదు పురస్కారాలను అందజేస్తూ అవార్డు గ్రహీతలను ఆదర్శంగా తీసుకొని మిగతా ఉద్యోగులు కూడా కష్టపడి పనిచేస్తూ ముందు ముందు ఇలాంటి అవార్డ్స్ అందుకని ప్రయాణీకులకు ఉత్తమ సేవలను అందిస్తూ సంస్థ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. డిపో మేనేజర్ ఎం. శ్రీనివాస్ ఆధ్వర్యంలో



నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా లోని అందరూ డిపో మేనేజర్ లు, ఏఓ, పిఓ, సూపర్వైజర్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## శోభాయాత్ర భక్తులకు రోటరీ క్లబ్ సేవలు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



రోటరీ క్లబ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర మండలిలకు భక్తులకు ఘనంగా స్వాగతం పలుకుతూ ప్రసాదం నీటిని పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు బిరెల్లి విజయ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నిర్వహించినందుకు సరోజిని గణేష్ మండలి అధ్యక్షుడు బంటు గణేష్, వారి సహచర బృందం అభినందనలు తెలిపారు. అంతేకాకుండా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, వివిధ పార్టీలకు చెందిన ప్రముఖ నాయకులు, నగర పోలీసు శాఖ అందరు కూడా ఇక్కడ ఏర్పాటుచేసిన వేదికకు సందర్శించి క్లబ్ సభ్యులను అభినందించారు. ఇందులో భాగంగా సుమారు 1000 మందికి పైగా భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కార్యదర్శి గంగారెడ్డి, కోశాధికారి భరత్ పటేల్, జ్ఞాన ప్రకాష్, జితేంద్ర మాలాని, జుగల్ జాజు, ఆకుల అశోక్, ధనపల్ శ్రీనివాస్, శ్రీరామ్ సోని, పర్కి రాజేశ్వర్, చిలుక ప్రకాష్, మనోజ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## యువతలో ఉపాధి నైపుణ్యాలను పెంపొందిస్తాం

(మొదటి పేజీ తరువాయి)..

దళిత పారిశ్రామికవేత్తలకు మద్దతు

దళితులు, గిరిజనలు, మహిళలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆయా తరగతుల కోసం ప్రభుత్వ పాఠశాలలను కూడా ఎంతో మెరుగుపరుస్తున్నామని చెప్పారు. పరిశ్రమలకు సబ్సిడీ, యూనిట్ల ఏర్పాటుకు భూమిని కేటాయిస్తామని చెప్పారు. రాష్ట్రం ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారాలంటే ఎంఎస్‌ఎంఈలు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ రంగంపై వ్యయాలను తాము ఖర్చుగా భావించడం లేదనీ, పెట్టుబడిగా పరిగణిస్తున్నామన్నారు. ప్రస్తుతం రూ.3 లక్షల కోట్లుగా ఉన్న రాష్ట్ర బడ్జెట్‌ను 2028 నాటికి రూ.7 లక్షల కోట్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

### కాంగ్రెస్ హయాంలోనే భారీ పరిశ్రమలు: భట్టి

కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్రంలో బీహెచ్‌ఈఎల్, ఐడీపీఎల్ లాంటి భారీ పరిశ్రమలు ఏర్పాటయ్యాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. వాటికి అనుబంధంగా ఎన్నో ఎంఎస్‌ఎంఈలు నెలకొల్పారని చెప్పారు. తద్వారా లక్షలాది మంది ఉపాధి పొందుతున్నారని గుర్తు చేశారు. ఈ క్రమంలోనే తమ పార్టీ యువనేత రాహుల్ గాంధీ ఆలోచనలతో ఎంఎస్‌ఎంఈ నూతన పాలసీ తీసుకొచ్చామని పేర్కొన్నారు. చాలా రాష్ట్రాల్లో చిన్న పరిశ్రమలు మూతపడ్డా తెలంగాణలో మాత్రం అలాంటి పరిస్థితి రాలేదన్నారు.

## పిడిఎస్‌యు స్వర్ణోత్సవ సభల లోగో ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం యాభై ఏళ్ల స్వర్ణోత్సవ సభల లోగోను పూర్వ, ప్రస్తుత నాయకులు జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం పార్క్ వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఎ. నర్సింలు, రాష్ట్ర నాయకులు ఆల్గోట్ రవీందర్ మాట్లాడుతూ 1974 అక్టోబర్ 12, 13 తేదీలలో మొదటి మహాసభను హైదరాబాదులో నిర్వహించుకున్న నాటి నుంచి 2024 అక్టోబర్ 12, 13 వరకు 50 వసంతాలు పూర్తి చేసుకోబోతుందన్నారు. ఈ సందర్భంగా యాభై ఏళ్ల ఉద్యమ కాలంలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొంటూ చరిత్ర గమనంలో, సమాజ మార్పుకొరకు సమరశీల పాత్ర నిర్వహించిందన్నారు. ఈ సందర్భంగా 50 వసంతాల స్వర్ణోత్సవ సభ హైదరాబాద్, ఉస్మానియా యూనివర్సిటీ, ఠాగూర్ ఆడిటోరియంలో సెప్టెంబర్ 30న నిర్వహిస్తున్నామన్నారు. విప్లవోద్యమాల ప్రభావంతో పురుడుపోసుకున్న పి డి ఎస్ యు, అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన్నదన్నారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రజల గొంతుకగా నిలిచిందన్నారు. విద్యారంగానికే పరిమితం కాకుండా సమాజంలో పెనవేసుకున్న భూస్వామ్య అవశేషాలైన కులం, మతానికి వ్యతిరేకంగా, రైతాంగ, కార్మిక సమస్యలపై, మహిళా హక్కులకై అలుపెరుగని పోరాటం చేసిందన్నారు. సామ్రాజ్యవాద, పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా డబ్ల్యూటీవో, జీఏటిటీఎస్ ఒప్పందాల్లో విద్యను చేర్చి, పేదలకు విద్యను అందని ద్రాక్షాలాగా మార్చే కుట్రలపై పోరాడిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరుస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై పోరాటం చేసిందన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో అత్యంత క్రియాశీలంగా పోరాడిందన్నారు. మతోన్మాద దాడులను తిప్పికొడుతూ యూనివర్సిటీల్లో యువతను చైతన్య పరుస్తూ శాస్త్రీయ విద్యాసాధనకై, కామన్ విద్యా విధానానికై నిరంతరం పోరాడుతుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నూతన విద్యా విధానం 2020 పేరుతో విద్యను కాషాయీకరణ చేయనున్నదని, దీనికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. శాస్త్రీయ విద్య లక్ష్యంగా, సమ సమాజమే ధ్యేయంగా ఈ 50 ఏళ్ల పి డి ఎస్ యు ఉద్యమ బాటలో అమరులైన విద్యార్థి కిశోరాలు కామ్రేడ్ జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్, చేరాలు, రంగవల్లిల ఆశయాల సాధనకై కృషి చేస్తుందన్నారు. 50 ఏళ్ల ఉద్యమాన్ని సమీక్షించుకొని, భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావడానికి సెప్టెంబర్ 30న ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహిస్తున్న 50 వసంతాల స్వర్ణోత్సవ సభను జయప్రదం చేయాలని విద్యార్థులు, మేధావులు, ప్రజలు, ప్రజాస్వామ్య వాదులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కే. గణేష్, పూర్వ ప్రస్తుత విద్యార్థి నాయకులు కోనేరు సాయి కుమార్, సీతయ్య, ఎం. సుధాకర్, కే. సంధ్యారాణి, ప్రేమ్ సింగ్, గోవర్ధన్, లింగం, భాస్కర స్వామి, అరవింద్, అజయ్, ప్రగతి, బీక్ సింగ్, ప్రశాంత్, రమేష్, నారాయణ, కిరణ్, నసీర్, తిరుమలేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## చౌటుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధాని మోడీ పుట్టినరోజు వేడుకలు

### ముఖ్యఅతిథిగా హాజరైన అదిలాబాద్ ఎంపీ గూడెం నగేష్, బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి

టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా లోని బాల్కొండ నియోజకవర్గం చౌట్పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు గూడెం నగేష్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ హాజరయ్యారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి కేక్ కటింగ్ చేశారు. అనంతరం విద్యార్థులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యుడు గూడెం నగేష్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశానికి చేస్తున్న సేవలను, కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి విద్యార్థులందరూ నరేంద్రమోడీని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అలాగే పార్టీ సభ్యత్వ నమోదు బాల్కొండ నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ప్రతి పోలింగ్ బూత్ లో కచ్చితంగా 200 మంది సభ్యులను భారతీయ జనతా పార్టీ సభ్యత్వం చేయించాలని సూచించారు. ఈ రాష్ట్రంలో సభ్యత్వ నమోదులో అన్ని జిల్లాల కంటే ముందున్న జిల్లా నిజామాబాద్ జిల్లా అని చెప్పారు. ప్రజలు మహిళలు రైతులు యువకులు దేశ పునర్నిర్మాణంలో మేము సైతం అంటూ స్వచ్ఛందంగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకోవడం జరుగుతుంది అన్నారు. ఈ



కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి, సభ్యత్వ నమోదు ప్రముఖ్ శివ రాజ్ కుమార్, అసెంబ్లీ కన్వీనర్ మల్కనగారి మోహన్, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, కొండ ఆశన్న, జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యదల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
19-09-2024


## టేస్టీ తెలంగాణ ట్రీట్స్ నిజామాబాద్ వంటల పోటీలు

**18 నుంచి 32 ఏళ్ల యువతులకు సువర్ణావకాశం**

**ఇన్ఫినిటీ హొటల్ మేనేజ్మెంట్ ఫౌండర్, మేనేజింగ్ డైరెక్టర్ రత్నాకర్ పేడూరి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




టేస్టీ తెలంగాణ ట్రీట్స్ నిజామాబాద్ వంటల పోటీలు నిర్వహించనున్నామని, జిల్లా లోని మహిళలను, యువతులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంలో ఏర్పాటు చేశామని ఇన్ఫినిటీ కళాశాల హొటల్ మేనేజ్మెంట్, ఫ్యాషన్ డిజైనింగ్ ఫౌండర్, మేనేజింగ్ డైరెక్టర్ రత్నాకర్ పేడూరి అన్నారు.బుధవారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఫ్యాషన్ డిజైనింగ్ హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ మాధురి, అక్షరాలతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ..18 నుంచి 32 సంవత్సరాల యువతులకు వంటల పోటీలు తెలంగాణ ఛెఫ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టేస్టీ తెలంగాణ ట్రీట్స్ నిజామాబాద్ - 2024 వంటల పోటీల కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నామన్నారు. జిల్లాలోని ఫుడ్ ప్రేమికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళలు వంటలు చేసి పేరు సంపాదించాలని, వంటలు చేసి మెప్పించాలని సమయం కోసం వేచి చూస్తున్న వారి కోసమే ఈ కార్యక్రమం అని అన్నారు. పోటీలో పాల్గొనే వారికి ఉచిత ఎంట్రీ ఉంటుందని, వారు చేసే వంటకాల సామగ్రి తెచ్చుకోవాలన్నారు. పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించనున్నామని, వారిని హైదారబాద్ లో జరిగే ఫైనల్ పోటీలకు పంపనున్నామని, సెలబ్రెటీ చెఫ్స్ గా ఎదిగే అవకాశం ఉంటుందని అన్నారు. ముఖ్య అతిథులుగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, బెస్ట్ ఛెఫ్స్ హాజరుకానున్నారని అన్నారు. ఇతర వివరాలకు నేరుగా ఇన్ఫినిటీ హొటల్ మేనేజ్ మెంట్ కళాశాలలో గాని 81061 82233 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించాలని కోరారు.

## ఆటో యూనియన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**యూనియన్ జిల్లా కన్వీనర్ పి. హనుమాన్లు పిలుపు**

**మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ నగరంలోని బోధన్ బస్టాండ్ వద్ద గల ఆటో యూనియన్ అడ్డాలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈనెల 22, 23 తేదీలలో కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కన్వీనర్ పి. హనుమానులు మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యలపై చర్చించడానికి ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయించడానికి, మోటార్ వెహికల్ రంగంలో తీసుకొస్తున్న సవరణలు విరమించుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల హామీలో భాగంగా ఆటో కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు అమలు చేయాలని, మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోతున్న ఆటో డ్రైవర్ల నాదుకోవాలని, అడ్డాలకు స్థలాలను కేటాయించాలని, ట్రాఫిక్ పోలీసుల ఆర్టిఏ అధికారుల వేధింపులు మానుకోవాలని, ఇన్సూరెన్స్ ను ప్రభుత్వమే చెల్లించాలని, తదితర సమస్యలపై చర్చించి రాబోయే కాలంలో ఆటో డ్రైవర్లను ఉద్యమానికి సిద్ధం చేయడానికి మహాసభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ ఎమ్మెల్యే సాంబశివరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్, ఆటో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేష్ హాజరవుతున్నారని తెలిపారు. కార్మికుల పెద్ద సంఖ్యలో హాజరైన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సాయి, ఆటో యూనియన్ అధ్యక్షుడు అజీజ్, అహమ్మద్, గంగారం, సాయిలు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద నగర్‌లో గణనాధునికి పూజలు

**కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు**

**అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న రోజాదేవి దంపతులు..**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద డివిజన్లోని రామకృష్ణ నగర్ రోడ్ నెంబర్ 7, నిమ్మల సంతోష్ రావు, జయనగర్ లలో ఏర్పాటు చేసినటువంటి వినాయక మండపాల దగ్గర స్థానిక నాయకులతో కలిసి పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు...

## అందరి భాగస్వామ్యంతో ముందుకెళ్తే రెడ్డి హాస్టల్ నిర్మాణం పూర్తవుతుంది

- **కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే కాట్పల్లి వెంకటరమణారెడ్డి**
- **తన వంతుగా రూ.25 లక్షల విరాళం**
- **సైంటిస్ట్ పైడి ఎల్లారెడ్డి కోటి రూపాయల విరాళం అందజేస్తానని వెల్లడి**
- **నిర్మాణానికి విరాళాలు సరిపడకుంటే మిగతా డబ్బును సమకూర్చే బాధ్యత తీసుకున్న తిమ్మన్నగారి సుభాష్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి జిల్లా ప్రతినిధి



రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్మించనున్న రెడ్డి హాస్టల్ పాఠశాల స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణం కోసం అందరూ భాగస్వామ్యం కావాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాట్పల్లి వెంకటరమణ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో లక్ష్మీదేవి గార్డెన్ లో నిర్వహించిన రాజా బహదూర్ వెంకట్ రామ్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెడ్డి ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశం జిల్లా అధ్యక్షుడు నాగర్తి చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. ముందుగా ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఎమ్మెల్యే రమణా రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి కుటుంబ సభ్యుల నుంచి తమకు వీలైనంత విరాళాలను అందజేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అందరి భాగస్వామ్యంతోనే ముందుకు వెళితే రెడ్డి హాస్టల్ నిర్మాణం సకాలంలో పూర్తి అవుతుందని అన్నారు. తనవంతుగా రూ.25 లక్షలు విరాళాలు అందజేసి ట్రస్టు నిర్మాణంలో తన సహకారం ఉంటుందన్నారు. సైంటిస్ట్ పైడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ తాను పుట్టి పెరిగిన ప్రాంతంలో రెడ్డి హాస్టల్ నిర్మాణం తనను ఆకట్టుకుందని, తనవంతుగా కోటి రూపాయలు విరాళాలు ప్రకటించారు. ప్రముఖ వ్యాపారవేత్త తిమ్మన్నగారి సుభాష్ రెడ్డి రెడ్డి హాస్టల్ నిర్మాణ నమూనాలను ప్రజెంటేషన్ రూపంలో వివరించారు. భవన నిర్మాణానికి విరాళాలు సరిపడకపోతే మిగతా డబ్బులు తను సమకూర్చి భవనాలను పూర్తి చేస్తామని అన్నారు. మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి 11 లక్షలు రూపాయలు విరాళం ప్రకటించారు. ప్రముఖ డాక్టర్ రవీందర్ రెడ్డి 11 లక్షలు, న్యాయవాది రామచంద్ర రెడ్డి కుటుంబ సభ్యులు పదకొండు లక్షలు ప్రకటించగా కొందరు రూ.50వేలు, ఇతర జిల్లాలో చెందినవారు విరాళాలు అందించగా జపాన్ కు చెందిన వారు లక్ష రూపాయలు అందజేయటం ఆసక్తి అనిపించింది. ఈ సమావేశంలో జిల్లా నలుమూలల నుంచి తరలి వచ్చిన రెడ్డి బంధువులలలో ప్రముఖులు తమ వంతుగా సభా ప్రాంగణంలోనే విరాళాలు అదజేశారు. ఈ సమావేశానికి విశిష్ట అతిథిగా రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగు సంతోష్ రెడ్డి, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి, కొప్పుల గంగ రెడ్డి, మల్లారెడ్డి, సంతోష్ రెడ్డి, వివిధ రంగాల ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా వ్యాప్తంగా రెడ్డి సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జేఎన్టీయూ యూనివర్సిటీ ఉద్యోగి పరాంకుశం నారాయణరావు ఆకస్మిక మృతి

**నారాయణ రావు మరణ వార్తతో యూనివర్సిటీలో విషాద ఛాయలు..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



జేఎన్టీయూ యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహి స్తున్న పరాంకుశం నారాయణరావు మంగళవారం తెల్లవారుజామున తన అశోక్ నగర్ లోని తన ఇంటిలో గుండెపోటుతో మృతి చెందారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామంలో 1965 జన్మించిన నారాయణరావు ఉద్యోగరీత్యా హైదరాబాద్ లో స్థిరపడ్డాడు. బీఏ, బీఈడి తెలుగు పండిట్ ను పూర్తిచేసిన నారాయణరావు పలు పాఠశాలలో తెలుగు టీచర్ గా పని చేశారు. 1990 నుండి 2006 వరకు అశోక్ నగర్ లోని ఫాదర్ స్కూల్లో తెలుగు పండిట్ గా పనిచేశారు. 2006 నుండి 2009 ఎల్లంకి కాలేజ్ లో పనిచేశారు. తాను ఎక్కడ ఉద్యోగం నిర్వర్తించినా పాఠశాలలోని పిల్లలతో పాటు పలువురి మన్ననలను పొందటం ఆయన ప్రత్యేకత. నారాయణరావు తెలిసిన వారితో పాటు బంధువులలో పలువురికి సహాయపడే మనస్తత్వం గలవాడిగా పేరుపొందారు. నారాయణరావు ఆల్ ఇండియా రేడియోలో ఎన్నో కథనాలు, కవితలతో శ్రోతలను ఆకట్టుకున్నారు. పరాంకుశం నారాయణ రావు జేఎన్టీయూ యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ లో జూనియర్ అసిస్టెంట్ గా 15 సంవత్సరాల నుండి విధులను నిర్వర్తిస్తున్నారు. అనతి కాలంలోనే నారాయణరావు యూనివర్సిటీలో పలువురి ప్రశంసలను పొందారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించే నారాయణరావు మరణ వార్త విని జేఎన్టీయూ సిబ్బంది దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన మరణ వార్తను పలువురు జీవించుకోలేకపోతున్నారు. అటూ తన స్వగృహమైన జక్కేపల్లి గ్రామంలోనూ.. యూనివర్సిటీలో విషాదఛాయలు అలుముకున్నాయి. అధ్యాపకులు, విద్యార్థులు నారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నారాయణరావు దహన సంస్కరణ కార్యక్రమాలు శేర్లింగంపల్లి పాపి రెడ్డి కాలనీలో జరుగుతాయని, గురువారం ఉదయం 9 గంటల నుండి అశోక్ నగర్ లోని తన నివాసం నుంచి ప్రారంభం అవుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

## హస్తినాపురంలో రాందేవ్ రావ్ హాస్పిటల్ సాధించిన అరుదైన గుర్తింపు

**నేషనల్ అక్రిడేషన్ బోర్డు ఫర్ హాస్పిటల్స్ డిజిటల్ హెల్త్ స్టాండర్డ్స్ లో రాందేవ్ రావ్ హాస్పిటల్ కి ఇండియా లోనే మొదటి వంద హాస్పిటల్స్ లో ప్రముఖ స్థానం ...**

**తెలంగాణ లోనే మొదటి నాలుగు హాస్పిటల్స్ లో అరుదైన స్థానం సాధించిన రాందేవ్ రావ్ హాస్పిటల్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




నేషనల్ అక్రిడేషన్ బోర్డు ఫర్ హాస్పిటల్స్ సీఈఓ చేతుల మీదగా అరుదైన పురస్కారం అందుకున్న రాందేవ్ రావు హాస్పటల్ క్వాలిటీ జనరల్ మేనేజర్ క్రాంతి కుమార్ ..నేషనల్ అక్రిడేషన్ బోర్డు ఫర్ హాస్పిటల్స్ డిజిటల్ హెల్త్ స్టాండర్డ్స్ యొక్క ఛాంపియన్‌లను సత్కరించడానికి నేషనల్ అక్రిడేషన్ బోర్డు ఫర్ హాస్పిటల్స్ అండ్ హెల్త్ కేర్ ప్రొవైడర్, ఒక ఈవెంట్‌ను నిర్వహించింది క్యూసిఐ నేషనల్ అక్రిడేషన్ బోర్డు ఫర్ హాస్పిటల్స్ 17/09/2023న అశోక్ హొటల్, ఢిల్లీలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి, ఈ గుర్తింపును పొందిన భారతదేశం మొత్తంలో మొదటి వంద ఆసుపత్రులను ప్రశంసించటం జరిగింది.తెలంగాణ నుంచి కేవలం నాలుగు ఆసుపత్రులు మాత్రమే ఈ గుర్తింపును సాధించాయి. అందులో కూకట్ పల్లిలో రాందేవ్‌రావు హాస్పిటల్ రజిత పతకం సాధించడం గర్వం గా ఉంది అని హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ సీఈవో డాక్టర్ యోబు తెలిపారు. దేశవ్యాప్తంగా ఇంతటి అరుదైన గుర్తింపును పొందడం ఎంతో గర్వించ తగిన విషయం అని హాస్పటల్ యాజమాన్యమైన విక్రమ్ దేవ్ రావు మీరా రావు అపర్ణ ప్రశాంత్ రావు తెలిపారు. హాస్పిటల్ సీఈవో డాక్టర్ యోబు మాట్లాడుతూ ఇంతటి అరుదైన గుర్తింపును పొందటానికి సహకరించినటువంటి హాస్పటల్ యాజమాన్యానికి ముఖ్యం గా క్వాలిటీ కంట్రోల్ టీం జనరల్ మేనేజర్ శ్రీ క్రాంతికుమార్ కి, భారతి కి, ఐటీ సర్వీసెస్ మేనేజర్ రవీందర్ కి, గోపి కృష్ణకి, ఉమశంకర్ కి ఆసుపత్రి సిబ్బంది ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## 'ఒకే దేశం - ఒకే ఎన్నిక'

(మొదటి పేజీ తరువాయి)..



చెల్లదు. ఒకవేళ జమిలి ఎన్నికలకు ముందే లోక్‌సభ కానీ, ఏదైనా రాష్ట్ర శాసనసభ కానీ రద్దయితే తాజాగా ఎన్నికలు జరపాలని కమిటీ సిఫార్సు చేసింది. అవి మధ్యంతర ఎన్నికలు అవుతాయి. మిగిలిన పదవీకాలానికి మాత్రమే కొత్త ప్రభుత్వాలు అధికారంలో ఉంటాయి.

వీటి పదవీకాలం ఏడాదే

గత సంవత్సరం పది రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగాయి. వీటికి 2028లో మళ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే అప్పుడు ఏర్పడే ప్రభుత్వాలు ఒక సంవత్సరమో లేదా అంతకంటే తక్కువ సమయమో మాత్రమే అధికారంలో ఉంటాయి. హిమాచల్ ప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర, కర్నాటక, తెలంగాణ, మిజోరం, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ రాష్ట్రాలలో ఈ పరిస్థితి ఉంటుంది.

### ప్రతిఘటన తప్పదు

ప్రస్తుత లోక్‌సభ, రాజ్యసభలో అధికార, ప్రతిపక్ష కూటముల సంఖ్యా బలాన్ని బట్టి చూస్తే రాజ్యాంగ సవర ణలకు ఆమోదం పొందే విషయంలో మోడీ ప్రభుత్వం గట్టి ప్రతిఘటననే ఎదుర్కోవాల్సి ఉంటుంది. జమిలి ఎన్నికలను ప్రతిపక్ష ఇండియా బ్లాక్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. రాజ్యాంగ మార్పులు, ఫెడరలిజంపై వాటి ప్రభావంపై ఆందోళన వ్యక్తం చేస్తోంది.

## సిఏం సహాయనిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కృష్ణా రావు

**సిఏం సహాయనిధి- పేదల పాలిట పెన్నిధి కృష్ణా రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని దయార్ గూడ కు చెందిన బి. రమీల అనారోగ్యం తో బాధపడుతూ, సిఏం సహాయ నిధి కి దరఖాస్తు చేసుకోగా, ఆమె కు సిఏం సహాయనిది నుండి మంజూరైనా రూ. 1.10 లక్షల ఎల్‌ఓసి చెక్కును బుధవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో కూకట్ పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.




జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
19-09-2024


## కార్మికుల కు అండగా రవిసింగ్..

**రెడీమిక్స్ లారీ డ్రైవర్ లకి రావలసిన రెండు నెలల వేతనం ఇప్పించిన..**

**బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...**

**రవిసింగ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన డ్రైవర్స్ సందీప్, సాహెూ**




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి


పటాన్ చెరువు నియోజకవర్గంలోనీ ఇండస్ట్రీ ఏరియా "ఆర్ డి సి, కాంక్రీట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రెడీమిక్స్ కంపెనీ" డ్రైవర్ లు సందీప్, కుమార్ సాహెూ, డ్రైవర్ గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది... ఏమి కారణం లేకుండా ఇద్దరినీ లారీ ఓనర్ లడ్డు డ్రైవర్ లనీ డ్యూటీలో నుంచి తీసివేయడం జరిగింది...రెడీమిక్స్ డ్రైవర్ లకి రెండు నెలల, వేతనం ఇద్దరికీ కలిపి మొత్తం 56000/- వేల రూపాయలు రావాల్సి ఉండగా డబ్బులు ఇవ్వకుండా, ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ డ్రైవర్ లని ఇబ్బంది పెడుతూ పంపించేవాడు, ఇద్దరు రెడీమిక్స్ డ్రైవర్ లకి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ లకి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, "ఆర్ డి సి కాంక్రీట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్", లారీ ఓనర్ లడ్డు దగ్గరికి వెళ్లి డ్రైవర్ లకు ఇద్దరికీ రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, డ్రైవర్ లకి మొత్తం రెండు నెలల వేతనం ఒక్కొక్కరికి 28000/- వేల రూపాయలు రావాల్సి ఉ ండగా ఇద్దరికీ కలిపి మొత్తం 56,000/-రూపాయలు ఇప్పించడం జరిగింది...డ్రైవర్ లు సందీప్, కుమార్ సాహెూ, మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా ముదిరాజ్ గణేష్ నిమజ్జన శోభాయాత్ర

**భారీ సంఖ్యలో పాల్గొన్న ముదిరాజులు, గ్రామస్తులు**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:







నవరాత్రుల పూజలు అందుకుని బొజ్జగణపయ్య నిమజ్జనం ఉత్సవాల్లో భాగంగా ముదిరాజ్ కుల సంఘం సభ్యులు గణేష్ ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో కన్నుల పండువగా లంబోధరుని నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని కుల పెద్దలు సుంకరి సాంబయ్య, పిట్టల భాస్కర్, కుమారస్వామి, కొండ ఉప్పలయ్య, సుంకరి స్వామి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మా గణనాధుడు తొమ్మిది రోజులు పూర్తైన వెంటనే నిమజ్జన కార్యక్రమం చేయాల్సి ఉండగా, కొన్ని అనివార్య కారణాలవల్ల మరో రెండు రోజులు నిమజ్జన కార్యక్రమం వాయిదా వేసి, బుధవారం అంగరంగ వైభవంగా గణపతి నిమజ్జన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. మాజీ సర్పంచ్ సుంకరి సాంబయ్య ముదిరాజ్ తన తండ్రి లక్ష్మీనర్సు జ్ఞాపకార్థం గణపతి విగ్రహంను ముదిరాజ్ ఉత్సవ కమిటీకి అందించారన్నారు. బుధవారం గణేష్ మహారాజ్ కి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం గణపతి పూజలు చేసి కదిలించి, ఉద్వాసన చేశామని తెలిపారు. అనంతరం కులపెద్దల ఆద్వర్యంలో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని భారీ ఊరేగింపుతో ప్రారంభించారు. ముదిరాజ్ కుల సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పండుగ బాబు, సుంకరి భిక్షపతి, సుభాష్, ఎద్దు కుమారస్వామి, బీంరాజ్, సుధాకర్, నాగయ్య, ప్రశాంత్, రాములు, బొమ్మర స్వామి, వీరాస్వామి, శ్రీకాంత్, వెంకట్న ర్సు, సమ్మయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బెంగాల్ సిఎస్‌కు జూడాల లేఖ



ఆసుపత్రుల్లో భద్రత వంటి 'కీలక అపరిష్కృత సమస్యలు' కొన్నిటిని చర్చించాలని కోరుతూ నిరసనకారులైన జూనియర్ డాక్టర్లు బుధవారం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (సిఎస్) మనోజ్ పంత్‌కు లేఖ రాశారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయం వెలుపల తాము సాగిస్తున్న బైఠాయింపు సమ్మెను విరమించేందుకు వారు ఆ ముందస్తు షరతు విధించారు. బుధవారం ఉదయం ముగిసిన తమ సర్వసభ్య సమావేశం నేపథ్యంలో జూనియర్ డాక్టర్లు బుధవారం ఉదయం 11.19 గంటలకు ఇమెయిల్ పంపారు. ప్రభుత్వ ఆసుపత్రుల లోపల రక్షణ, భద్రత సమస్యలు, ముఖ్య కార్యదర్శి నేతృత్వంలో ఏర్పాటు కానున్న టాస్క్ ఫోర్స్ రూపకల్పన, బాధ్యతల వివరాలను తమ ప్రతిపాదిత సమావేశానికి అజెండాగా నిరసనకారులు సూచించారు. 'సిఎంతో తాము జరిపిన గత సమావేశం నేపథ్యంలో మా ఐదు అంశాల డిమాండ్ విషయమై, అపరిష్కృతంగా ఉన్న కీలక అంశాలు కొన్నిటిని మేము పునరుద్ఘాటించాలని అనుకుంటున్నాం. ముఖ్యంగా ఆరోగ్య సేవ వ్యవస్థ అభివృద్ధి, రక్షణ, భద్రత, ప్రస్తుతం ఉన్న బెదరింపు సంస్కృతికి సంబంధించిన మా నాలుగవ, ఐదవ అంశాలపై చర్చించాలి' అని వారు ఇమెయిల్‌లో సూచించారు. కాగా, చర్చల కోసం వారు చేసిన విజ్ఞప్తికి ప్రభుత్వం నుంచి స్పందన రావలసి ఉన్నది.

## వచ్చే వారం మోడీతో భేటీ అవుతా : ట్రంప్




భారత ప్రధాని నరేంద్ర మోడీ అమెరికాను సందర్శించినప్పుడు ఆయనతో తాను వచ్చే వారం భేటీ కాగలనని అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం ప్రకటించారు. క్వాడ్ శిఖరాగ్ర సదస్సు కోసం ఆస్ట్రేలియా, జపాన్ అధినేతలతో పాటు ప్రధాని మోడీ ఈ వారాంతంలో యుఎస్‌కు రానున్నారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తన స్వస్థలం డెలావేర్‌లోని విల్మింగ్టన్‌లో క్వాడ్ సమ్మిట్‌కు ఆతిథ్యం ఇవ్వనున్నారు. 'క్వాడ్రిలేటరల్ సెక్యూరిటీ డైలాగ్' అని లాంఛనంగా పేర్కొనే క్వాడ్ 2004లో హిందు మహాసముద్రంలో సునామీ విధ్వంసం దరిమిలా ఒక భాగస్వామ్య బృందంగా ప్రారంభమైంది. జనాదరణ అధికంగా ఉన్న భారత ప్రధాని మోడీ దశాబ్దికి పైగా సాగుతున్న తన కెరీర్‌లో హిందు జాతీయవాదాన్ని ప్రోత్సహించారు. కాగా, ట్రంప్‌తో మోడీ సమావేశం గురించి ఇంతకుముందు సమాచారం లేదు. రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి ట్రంప్ మిషిగన్ ఫ్లింట్‌లో ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ మొదటిసారిగా మోడీతో భేటీ గురించి ప్రస్తావించారు. అయితే, వాషింగ్టన్‌లో భారత రాయబార కార్యాలయం ఈ విషయమై ఇంకా స్పందించలేదు.

## జమ్మూకాశ్మీర్‌లో ప్రశాంతంగా పోలింగ్

**తొలి విడతలో 59 శాతం ఓటింగ్**

**24 అసెంబ్లీ స్థానాలు..**

**ఈవీఎంలలో 219 మంది అభ్యర్థుల భవితవ్యం**



శ్రీనగర్: జమ్మూకాశ్మీర్ లో అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. దాదాపు 59శాతం పోలింగ్ నమోదైనట్టు ఎన్నికల ముఖ్య కమిషనర్ పీకే పోలె వెల్లడించారు. కిశ్త్వాడ్‌లో అత్యధికంగా 77శాతం, పుల్వామాలో అత్యల్పంగా 46శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు. అన్ని చోట్లా ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందన్న ఆయన.. ఎక్కడా రీపోలింగ్ నిర్వహించాల్సిన అవసరం లేదని తెలిపారు. జమ్మూకాశ్మీర్‌లో మొత్తం 90 అసెంబ్లీ నియోజకవర్గాలుండగా..తొలి దశలో 24 స్థానాల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. 24 అసెంబ్లీ స్థానాల్లో దాదాపు 23లక్షల మంది ఓటర్లు 219 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. సెప్టెంబరు 25 రెండో విడత, అక్టోబరు 1న మూడో విడత పోలింగ్ నిర్వహించనున్నారు. అక్టోబర్ 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఆచరణ సాధ్యం కాదు : మల్లికార్జున ఖర్గే



**హైదరాబాద్** : 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' విధానం ఆచరణీయం కాదని, ఆచరణ సాధ్యంకాదని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యతిరేకించారు. ఇది ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నమని ఖర్గే అభివర్ణించారు. "ఇది జరగదు. ఈ విధానాన్ని ప్రజలు ఆమోదించరు" అని ఆయన అన్నారు. వచ్చే నెలలో జరగనున్న హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ ప్రతిపాదినకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందంటూ కథనాలు వెలువడుతున్న నేపథ్యంలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా ప్రతిపాదిత ఎన్నికల విధానాన్ని కాంగ్రెస్‌తో సహా మొత్తం 15 విపక్ష పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి.

# లెబనాన్‌లో మళ్లీ పేలుళ్లు

**బీరూట్** : లెబనాన్‌లో పలు చోట్ల బుధవారం వాకీటాకీలు పేలిన ఘటనల్లో తొమ్మండుగురు మృతి చెందారు. 300 మంది వరకూ గాయపడ్డారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు. పలు చోట్ల ఉన్న హెజ్బోల్లా కీలక స్థావరాలలో వాకీటాకీలు పేలడం , మంటలు చేలరేగడం సంచలనానికి దారితీసింది. ఒక్క రోజు క్రితమే ఈ దేశంలో పేజర్ల విస్ఫోటనంలో 12 మంది దుర్మరణం చెందారు. వేలాదిగా గాయపడ్డారు. ఇప్పుడు వాకీటాకీలు పేలిన ఘటనలతో గందరగోళ పరిస్థితులు ఏ ర్పడ్డాయి. పేజర్ల పేలుడులో మృతుల అంత్యక్రియలు జరుగుతున్న చోటనే ఇప్పు డు వాకీటాకీలు పేలడం, అక్కడనే కొందరు కుప్పకూలడంతో విషాదం నెలకొంది. ఇప్పుడు ఎన్ని వాకీటాకీలు పేలాయనేది పూర్తి స్థాయిలో స్పష్టం కాలే దు. కమ్యూనికేషన్స్ వ్యవస్థ పలు చోట్ల ల్యాండ్‌లైన్ టెలిఫోన్ల కేంద్రాల్లో పేలుళ్లతో నిలిచిపోయింది. దీనితో ఇప్పుడు జరిగిన పలు రకాల పేలుళ్లపై చివరికి వార్తా సంస్థలకు కూ డా సరైన సమాచారం అందడం లేదని వెల్లడైంది. ఇరాన్ మ ద్దతుతో సాగుతోన్న హెజ్బోల్లా పతనానికి ఇజ్రాయెల్ గూఢచార్య సంస్థ మొసాద్ ఈ విధంగా దాడులకు పురికొల్పి ఉం టుందని అనుమానిస్తున్నారు. తాము ఇజ్రాయెల్‌పై ప్రతీకార దాడులకు దిగినట్లు , అక్కడి వైమానిక స్థావరాలను రా కెట్లతో దెబ్బతీసినట్లు బుధవారం ఈ రెబెల్స్ సంస్థ తెలిపిం ది.తైపే(తైవాన్): లెబనాన్, సిరియా దేశాల్లో ఉ గ్రవాద గ్రూ పు హెజ్‌బొల్లా పేజర్లను పేల్చి తొమ్మిది మంది





ప్రాణాలను బలిగొనడమే కాక, దాదాపు 3000 మందిని గాయాల పా లు చేసిన సంఘటన ప్రపంచ దేశాలను ఒక్కసారి ఉలిక్కి ప డేలా చేసింది. ఈ పేజర్ల దాడిలో దాదాపు మూడు వేల మం ది గాయపడిన సంగతి తెలిసిందే. వారందరికీ లెబనాన్, సిరియాల్లో వివిధ ఆస్పత్రుల్లో చికిత్సలు చేస్తున్నారు.

**ఆ పేజర్ల తయారీలో మా ప్రమేయం లేదు :**

**గోల్డ్ అపోలో వెల్లడి**

పేజర్లను తైవాన్‌కు చెందిన గోల్డ్ అపోలో కంపెనీ తయారు చేసిందని మొదట వార్తలు రావడంతో గోల్డ్ అపోలో స్పందించింది. వీటిని తయారు చేసింది హంగేరీ రాజధాని బుడాపెస్ట్‌కు చెందిన బిఎసి కన్సల్టింగ్ కెఎఫ్‌టి కంపెనీ అని బుధవారం వివరించింది. తాము బ్రాండ్ ట్రేడ్‌మార్క్ ఉ పయోగించడానికి మాత్రమే అధికారం ఇస్తాం తప్ప తయారీలో తమకు ఎలాంటి ప్రమేయం లేదని పేర్కొంది.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066